# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శుక్రవారం15, సెప్టెంబర్ , 2023 | 16 పేజీలు


## సామాన్యులకు అందుబాటులో మెడికల్ విద్య




2లో.. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

# మారని కాంగ్రెస్





16లో..

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ : కాంగ్రెస్ పార్టీలో ఉన్న గ్రూపుల గోల మరోసారి బట్టబయలయ్యింది ఈనెల 17న జరిగె సభను విజయవంతం చెయ్యడం కోసం మహబూబాబాద్



- ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు మాసాలు
- వాటా ప్రకటించాలని కార్మిక సంఘాల డిమాండ్
- లాభాల్లో 35 శాతం చెల్లించాలంటున్న కార్మికులు

## లాభాల వాటా కోసం
# కార్మికుల ఎదురు చూపు



భూపాలపల్లి, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపనీలో ప్రతి ఏటా ఆర్జించిన లాభాల్లో వాటాను చెల్లించే విషయంలో జాప్యం జరుగుతున్నది. కార్మికుల శ్రమ శక్తితో సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్న క్రమంలో ప్రతి ఏటా వాటాను చెల్లించటంలో యాజమాన్యం మాత్రం జాప్యం చేయటం పట్ల కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ప్రతి ఏటా అనాదిగా వస్తున్న వాటాను చెల్లించే విషయంలో పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

వివరాలు 2 లో..










# సామాన్యులకు అందుబాటులో మెడికల్ విద్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కేంద్ర ప్రభుత్వం రూపాయి సహకారం అందించకున్నా కేసీఆర్ సర్కారు తెలంగాణలో సామాన్య, మధ్య తరగతి విద్యార్థలకు మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకవచ్చిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ నేడు(శుక్రవారం) సీఎం కేసీఆర్ వర్చువల్‌గా మెడికల్ కళాశాల ప్రారంబించిన తరువాత 16వ తేదీనుంచి మొదటి తరగతి బోధనలు మొదలవుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐదు మెడికల్ కళాశాలలు ఉంటే నేడు ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరువాత కొత్తగా 27 కళాశాలలు ప్రారంభించుకుంటున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏమీలేని తెలంగాణ నేడు దేశం మొత్తం అన్నంపెట్టే స్థాయికి ఎదగడానికి కారణం కేసీఆర్ కృషి, పట్టుదల అన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి సుమారు 20వేల మందికిపైగా రానున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు ఘనంగా ఉంటాయన్నారు.

**– మెడికల్ కళాశాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి..: కలెక్టర్**

జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంబోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఉదయం 11.30గంటలకు సీఎం కేసీఆర్ వర్చువల్‌గా ప్రారంభిస్తారని, అందుకు సంబంధించి సాంకేతికతను సిద్ధం చేసినట్లు తెలిపారు. వందమంది విద్యార్థిని విద్యార్థులు వైద్యకళాశాల అధ్యాపకులు, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పురప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవో మురళీకృష్ణ, సీఐ ఎలబోయిన శ్రీనివాస్, డీఎంహెచ్‌వో ప్రశాంత్, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం తదితరులు పాల్గొన్నారు.






# రేషన్‌షాపులలో నిత్యవసర సరుకులు అందజేయాలి



**గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్‌షాపులలో పేదలకు నిత్యం అవసరమైన 12రకాల నిత్యవసర సరుకులను రేషన్‌కార్డు ద్వారా అందజేసే విధానాన్ని అమలు చేయాలని బహుజన సమాజ్‌పార్టీ మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు అనుకూలంగా నడుచుకునే విధంగా ప్రభుత్వ విధానాలు ప్రవేశపెట్టి సక్రమంగా అమలు చేయాలని, అట్లుకాకుండా బిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజలకు సన్నబియ్యం పంపిణి చేయడమే కాక వాటికి తోడు నిరుపేదలకు నిత్యం అవసరపడే నిత్యవసర సరుకులను పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేనివారికి స్థలాన్ని కెటాయించి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆదివాసీ గిరిజన జాతీయ మహసభల ప్రతినిధిగా హరినాయక్

**గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆద్వర్యంలో జరుగనున్న 4వ జాతీయ మహసభలకు ప్రతినిధిగా తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ ఎంపికైనట్లు జాతీయ కమిటి ఒకప్రకటనలో పెర్కొంది. ఈనెల18వ తేది నుండి 21వ తేది వరకు తమిళనాడు రాష్ట్రంలో గిరిజన జాతీయ మహసభలు జరుగునున్నాయని తెలిపారు. గిరిజన తెగల ఐక్యత, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన పోరాటాలపై ఈమహసభలలో చర్చించనున్నాని ఎంపికైన భూక్య హరినాయక్ తెలిపారు.



# లాభాల వాటా కోసం కార్మికుల ఎదురు చూపు

(మొదటి పేజీ తరువాయి..)

నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నా, నేడు బంగారు కలలు కన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా అదే పరిస్థితి నెలకొనటం పట్ల కారి ్మక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 32,104 కోట్ల టర్నోవర్ చేయగా సింగరేణి కార్మికులకు రూ. 700 కోట్లను లాభాల వాటాను ఇస్తామని ఆ సంస్థ సీఎండీ ఇప్పటికే ప్రకటించటం జరిగింది. ఇదిలా ఉండగా ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు మాసాలు గడుస్తున్నా సింగరేణి యాజమాన్యం లాభాల వాటా ఊసేత్తక పోవటం పట్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు సైతం యాజమాన్యంపై ఒత్తిడి చేయకపోవటం పట్ల కార్మిక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏటా సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతున్నప్పటికి కార్మికులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించి సంస్థను అగ్రభాగానా నిలపి లాభాల్లో దుసుకుపోయేందుకు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. లాభాల వాటా కోసం సమ్మె బాట పడితే కాని సంస్థ స్పందించే అవకాశం ఉండేది కాదు. గత 25 ఏళ్లుగా సింగరేణి కార్మికుల అంకురిత దీక్ష ఫలితంగా లాభాలను వరుసగా గడించటం జరుగుతున్నది. అయితే దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ చెల్లించని విధంగా సింగరేణి పరిశ్రమలోని ఉద్యోగులకు ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను వాటా కింద పంపిణీ చేయటం జరిగింది. 1999-2000లో అప్పటి సీపీఐ, ఏఐటియుసి నాయకుల చొరవతో 10 శాతంతో మొదలైన వాటా ప్రతి ఏటా పెరుగుతున్నది. సింగరేణి యాజమాన్యం వాటా పెంచుతున్నందున రెట్టింపు ఉత్సాహంతో కార్మికులు సైతం అదే రీతిలో ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచటంలో తమ రక్తంను చెమటగా మార్చి పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సారి గత ఆర్థిక సంవత్సరం

సాధించిన లాభాల్లో మాత్రం 35 శాతం వాటాను ఇవ్వాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-1999-2000 నుంచి కార్మికులకు లాభాల వాటా.........

సింగరేణి పరిశ్రమ 1999కు ముందు ఖాయిలా పడి మూతపడే దిశగా పయనిస్తున్న క్రమంలో నాటి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల సీఎం చంద్రబాబునాయుడు సంస్కరణలకు తెరతీశాడు. అదే సమయంలో సీపీఐ ఎంపి, ఏఐటియుసి జాతీయ నాయకుడు

గురుదాస్‌దాస్ గుప్తా ఆద్వర్యంలో నాయకులు సింగరేణిలో సమ్మెల నివారణతో పాటు ఉత్పత్తి పెంపుకు తగు సలహాలు

సూచలను ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సింగరేణిలో లాభాలు వస్తే కారి ్మకులకు వాటా ఇవ్వాలని కోరగా అందుకు

సానుకూలంగా సీఎం స్పందించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో గని కార్మికులు సంస్థను కాపాడుకోవటం కోసం ఉత్సాహంగా పని చేసి నిర్ధేశిత లక్ష్యంను సాధించటంతో పాటు లాభాలను అర్జించుటకు కారకులయ్యారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం

1999-2000 నుండి వాటాను మొదటి సారిగా 10 శాతం ఇవ్వటం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటాను

వాటాను అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వం వాటాను పెంచుతూ వచ్చింది.

**-35 శాతం అందజేయాలి...మోటపలుకుల రమేష్...ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి:**

కార్మికుల శ్రమతో సింగరేణి సంస్థ గత కొన్నేళ్ల నుండి లాభాలతో నడుస్తున్నది. నష్టాల బాటలో పయనిస్తున్న సింగరేణి సంస్థను సీపీఐ, ఏఐటియుసి చొరవ మూలంగా కార్మికులు లాభాలబాటకు తీసుకురావటం జరిగింది. ప్రకృతికి విరుద్దంగా విధులు నిర్వహిస్తూ దేశానికి వెలుగులను ఇస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటాను అందజేయాలి.




**-జాప్యం చేయకుండా చెల్లించాలి.... జోగ బుచ్చయ్య....ఐఎన్‌టియుసి బ్రాంచీ ఉపాధ్యక్షుడు:**

ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు మాసాలు గడుస్తున్నా నేటి వరకు సంస్థ గత ఆర్థిక సంవత్సరలో ఆర్జించిన లాభాలను ప్రకటించినప్పటికి వాటాను నేటి వరకు ప్రకటించలేదు. తక్షణమే లాభాల వాటాను ప్రకటించి, ప్రతి ఏటా మాదిరిగా వాటాను కార్మికుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలి.

**-కాంట్రాక్ట్ కార్మికులకు వాటా ఇవ్వాలి...కంపేటి రాజయ్య, సిఐటియు బ్రాంచీ కార్యదర్శి:**

సింగరేణి సంస్థలో గత కొన్నేళ్లుగా పలు విభాగాల్లో సుమారు 25 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉత్పత్తి-ఉత్పాదకతలో

కాంట్రాక్ట్ కార్మికుల భాగస్వామ్యం ఉంది. యాజమాన్యం గుర్తించి లాభాల్లో వాటాను సైతం వారికి కూడా అందజేయాలి.

**-ప్రేక్షక పాత్ర పోషిస్తున్న టీబీజీకేఎస్....కామెర గట్టయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్:**

ఖాయిలా పడిన పరిశ్రమను లాభాల బాటకు తీసుకువచ్చిన కార్మికులు ప్రతి ఏటా లాభాల వాటాను అడుక్కోవాలసి వస్తుంది. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు మాసాలు గడచినా గుర్తింపు సంఘం స్పందించటం లేదు. యాజమాన్యంకు వత్తాసు పలుకుతుంది.

**సత్వరమే లాభాల వాటాను చెల్లించాలి.... అప్పాని శ్రీనివాస్... బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్**



గత కొన్నేళ్ల నుండి సింగరేణి కార్మికుల శ్రమతో సింగరేణి లాభాల బాటలో పయనిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 2112 కోట్ల లాభాలను ఆర్జించటం జరిగింది. ఆర్జించిన లాభాల్లో 35 శాతం వాటాను కార్మికులకు తక్షణమే విడుదల చేయాలి. లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

**-త్వరలో కార్మికులకు వాటా......బడితెల సమ్మయ్య, టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్;**



ప్రతి ఏటా మాదిరిగా సింగరేణి సంస్థ కార్మికులకు లాభాల్లో వాటాను అందజేయటం జరుగుతుంది. ఇప్పటికే సింగరేణి యాజమాన్యం గత ఏడాది ఆర్జించిన లాభాలను ప్రకటించటం జరిగింది. వాటా విషయంలో కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు,

టీబీజీకేఎస్ నాయకత్వం సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకుపోయి త్వరలో పరిష్కరించటం జరుగుతుంది. ఈ విషయంలో కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# డెంగ్యూతో ఇద్దరు మృతి



**వాజేడు ప్రభాతవార్త:** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో డెంగ్యూ డేంజర్ బెల్ కొడుతుంది. ఒకేరోజు ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందారు. అదేవిధంగా రెండు నెలల కాలంలో ఐదుగురు వ్యక్తులు డెంగ్యూతో మృతి చెందారు. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఘనపురం గ్రామానికి చెందిన కురుసం రజిని(37) గత మూడు రోజులుగా జ్వరం రావడంతో ఆర్ఎంపి డాక్టర్ వద్ద వైద్యం చేయించుకుంది. ఆమె ఆరోగ్యం బుధవారం క్షీణించడంతో ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ములుగు జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యం పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన మనీషా(25) తల్లిదండ్రుల ఊరు అయిన మురుమూరు కాలనీ గ్రామానికి రాఖీ పండుగ నిమిత్తం వచ్చి డెంగ్యూ జ్వరం బారిన పడింది. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో భద్రాచలం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ కూడా ఆమె ఆరోగ్యం నయం కాకపోవడంతో ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, అక్కడ వైద్యం పొందుతూ ఇవాళ ఉదయం మృతి చెందింది. ఒకవరోజు ఒకే పంచాయతీకి చెందిన వివిధ గ్రామాల్లోని ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాల్లో ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరంతో మంచాన పడి మూలుగుతున్నారు. గడిచిన రెండు నెలల కాలంలో మారుమూరు పంచాయతీలోని కొప్పుసురు గ్రామానికి చెందిన కావిరి రాజు, సాధన పల్లి లాల్ సయాబ్, రిజిని మృతిచెందగా, గురువారం మరో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో రెండు నెలల కాలంలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన వారి సంఖ్య ఐదుకు చేరుకుంది. ఇలా ఒకే పంచాయతీలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందుతూ ఉండడంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు పొందాలి



**గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడి మండపాలు పెట్టేవారు అన్ని రకాల అనుమతులు పొంది ఉండాలని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ సూచించారు. మండలంలోని తమ తమ గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను పెట్టి ఉత్సవాలు నిర్వహించాలనుకుంటున్న వారు ముందుగా వినాయక మండపం ఏర్పాటు చేసే స్థల యజమాని అనుమతి పొంది ఆ తర్వాత విద్యుత్‌శాఖ అధికారులు, పోలీసుల నుండి కూడా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు విగ్రహం పెట్టే ప్రదేశం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు (ఫోన్ నంబర్లతో సహా) తదితర వివరాలతో కూడిన సమాచారాన్ని పోలీస్‌స్టేషన్‌లో అందజేసి పోలీసులతో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## కేసముద్రంలో సైన్స్ సెమినార్



**కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ' చిరు ధాన్యాలు అద్భుత ఆహారమా లేదా వ్యామోహమా' అన్న అంశంపై నిర్వహించిన ఈ సెమినార్‌లో మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి చిరు ధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. సెమినార్‌లో ప్రథమ బహుమతి విలేజి పాఠశాలకు చెందిన డి.అఖిల్, ద్వితీయ, తృతీయ బహుమతులు కల్వల మోడల్ స్కూల్‌కు చెందిన ఎన్.స్వాతి, జె.యోగేష్‌లు అందుకున్నారు. కాగా వీరు ఈనెల 16న జిల్లా స్థాయి సెమినార్‌లో పాల్గొంటారని హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సెమినార్‌లో సైన్స్ టీం సభ్యులు బందారు నరేందర్, రవికుమార్, పద్మలత, యాకాంబరం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని సబ్‌స్టేషన్ తండాకు చెందిన బాదావత్ సుమిత్ర ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుమిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి వీరేందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎంపిటిసి బాలునాయక్, సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కుంపటి పుస్తకావిష్కరణ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**



అమీనాబాద్ ప్రభుత్వ మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు మండవ రాజు మల్లేశం రచించిన కుంపటి పుస్తకావిష్కరణ గురువారం ఘనంగా చేపట్టారు.భాషాభివృద్ధి శిక్షణలో భాగంగా నర్సంపేటలో నీ శివాని పబ్లిక్ స్కూల్లో కోర్సు కో ఆర్డినేటర్ ఎంఈవో సారయ్య చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఉపాధ్యా వృత్తిలో ఉంటూ తన కవి రచనలతో రాణిస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయుడిని వారు అభినందించారు.రానున్న రోజుల్లో మరిన్ని ఆవిష్కరణ చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ విరోబా శ్రీనివాస చార్యులు గుండు రవి, ప్రభ, వివిధ మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలామృతంతో చిన్నపిల్లల ఎదుగుదల

**దుగ్గొండి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

బాలామృతంతో చిన్నపిల్లల ఎదుగుదల వస్తుందని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మం పేట అంగన్ వాడీ కేంద్రంలో గురు వారం పోషణ మాసం పోషక పక్షం కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉండా లంటే పోషక పదార్థాలు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.అంగన్ వాడీ కేంద్రా లను బలోపేతం చేయాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం పాలు, గుడ్లు, బాలమృతం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపివో విద్యా, శ్రీలత,శ్రీదేవి, సోమస్వరూప, అరుణా దేవి, కొలిపాక చైతన్య, అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పురుగుల మందుతాగి రెవెన్యూ ఉద్యోగి ఆత్మహత్య



**జనగామ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలను జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి పట్టుమని నెలరోజులు గడవకముందే రెవెన్యూ ఉద్యోగి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురు వారం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ... లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామా నికి చెందిన యాదగిరి-పుల్లమ్మ దంప తుల కుమార్తె సంధ్యాకిరణ్(28) రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన మానుపాటి మల్లయ్య-అంజమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్‌తో గత ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. అంతకుముందే సంధ్యాకిరణ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 2014లో లింగాలఘణపురం రెవెన్యూ పరిధిలోని నవాబుపేట వీర్వోగా ఉద్యోగంలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వీఆర్ఏలకు పదోన్నతి కల్పిస్తూ వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన క్రమంలో మేడ్చల్ జిల్లా బండ్లగూడెం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా గతనెల 16న విధుల్లో చేరింది. ప్రతీ రోజూ రఘునాథపల్లి నుంచి హైదరాబాద్ మేడ్చల్‌కు రైలులో అప్ అండ్ డౌన్ చేస్తు తీవ్ర మానసిక ఒత్తిడికి గురైంది. దీనికి తోడు భర్త శ్రీనివాస్ మహారాష్ట్రలోని నాగపూర్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండడం వల్ల భర్త దూరంగా ఉండడం, చిన్నపిల్లలు ఆరున్నరేళ్ల కుమారుడు యశ్వంత్, నాలుగున్నర సంవత్సరాల కుమార్తె హర్షితతో ఉంటూ వారిని వదిలేసి రోజు హైదరాబాద్ మేడ్చల్‌కు వెళ్లి రావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని స్థానికులు తెలిపారు. సంధ్యాకిరణ్ ఆత్మహత్యకు పాల్పడడంతో రెవెన్యూ ఉద్యోగ సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తమ సహచర ఉద్యోగిని మృతిపట్ల ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తంచేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రఘుపతి కేసునమోదు చేసుకుని మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు

**గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆపార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నూనావత్ రమేష్‌నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు గురువారం ఆయా గ్రామాల్లో గ్రామపార్టీ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. బొద్దుగొండ గ్రామపార్టీ అధ్యక్షుడిగా బండ కృష్ణ, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ ఈర్య, ప్రధాన కార్యదర్శిగా ఆగబోయిన వీరస్వామి, కొల్లాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కారం లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా పొడుగు వీరభద్రం, ప్రధాన కార్యదర్శిగా నాగబెల్లి సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధ, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, యాకుబ్‌పాషాలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రభుత్వ విలీనం బిల్లు ఆమోదం పట్ల హర్షం

**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**



నెల రోజుల నుండి ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్న ఆర్టీసీ ప్రభుత్వం విలీనం బిల్లుపై గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ గురువారం ఆమోదముద్ర వేయడంతో నర్సంపేట డిపో కార్మిక నాయకుడు గొలనుకొండ వేణు హర్షం వ్యక్తం చేస్తూ గవర్నర్ తమిళసైకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్టీసీ పుట్టినప్పటి నుండి కార్మికులు ఆత్మనూన్యతతో బాధపడేవారని ప్రస్తుతం ఆర్టీసీ ప్రభుత్వ విలీనంతో సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతికే అవకాశం ఉందని వేణు అన్నారు.సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వేణు సీఎం కేసీఆర్,గవర్నర్ తమిళిసై ఆర్టీసీ ఉద్యోగులకు రెండు కళ్లలాంటి వారని అభివర్ణించారు.వారికి కుటుంబ సభ్యులతో సహా జీవితాంతం ఋణపడి ఉంటామని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక -గిరిజన గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు**



**కాటారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల/కళశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలలో భాగంగా జలుబు, జ్వరాల గురించి పరీక్షలు రక్తపూతలను తీశారు. అలాగే వంటశాలను, శానిటేషన్, బాత్‌రూంలను డైనింగ్ హాల్‌లను పరీక్షించి వారికి తగిన సూచనలు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ..పాఠశాలలు, కళశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థి తమ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని సూచించారు. ఈకార్యక్రమంలోవ్యాధులు భారీన పడకుండా రక్షణగా ఉంటుందని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మౌనిక, డాక్టర్ గీత, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, హస్టల్ ఏఎన్ఎం, ఏఎన్ఎం శ్యామల, ఆశాలు రాజేశ్వరి, స్వరూప రాణి పాల్గొన్నారు.




## కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌కు బిజేపి ఖండన



**కాటారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజేపి నాయకులు పేర్కొన్నారు. బిజేపి ప్రజల్లో వస్తున్న ఆదరణనున చూసి ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, వాటిని ఎండగడుతున్నందుకే అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, ఓబిసీ మెర్చా మండల అధ్యక్షులు జిల్లెల్ల శ్రీశైలం, మండల కార్యదర్శి బొంతల రవీందర్, యువమెర్చా అధ్యక్షుడు జాడీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ కన్వీనర్‌గా స్వప్న యాదవ్

**నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**



డిఎస్‌పి నర్సంపేట నియోజక వర్గ మహిళా కన్వీనర్‌గా నల్లబెల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గాదం స్వప్న యాదవును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ బోను రాజేశ్వరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ ఆదేశానుసారం పార్టీ జిల్లా నాయకుడు వైనాల కార్తీక్ ఆధ్వర్యంలో స్వప్నను కన్వీనర్‌గా ఎన్నిక చేయడం జరిగిందన్నారు.అనంతరం స్వప్న మాట్లడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్‌గా ఎంపిక చేసిన వైనాల కార్తీక్,బోను రాజేశ్వరిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి తన వంతుగా నిర్విరామంగా కృషి చేస్తామని ఆయె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం రజిత, మండల లక్ష్మణ్, ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ షాపు నిర్వాహకులకు జరిమానా

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో పరిశుభ్రత విషయంలో నిబంధనలు పాటించని కొందరు చికెన్ షాపుల యజమానులకు జరిమానా విధించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజేందర్ గురువారం తెలిపారు.ఇటీవల గ్రామాన్ని రాష్ట్ర ,జిల్లా ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో షాపుల యజమానులకు చికెన్ వ్యర్థాలు రోడ్ల వెంట వేయొద్దని.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త వ్యర్థాలను డంపింగ్ యార్డులోనే వేయాలని సూచించామని,కానీ నలుగురు వ్యాపారులు అధికారుల ఆదేశాలకు విరుద్దంగా చెన్నారావుపేట గ్రామ శివారులో వ్యర్థాలను వేయడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు దుర్వాసనతో ఇబ్బందులు పడుతుండడంతో ఎంపిఓ శ్రీధర్‌రాజు ఆదేశాలతో నలుగురికి గ్రామీణ పారిశుద్ధ్యం పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత కోసం 3000 రూపాయల జరిమాన విధించామని అన్నారు.ఇట్టి చర్యలు చేపట్టినందుకు సర్పంచ్ కుండె మల్లయ్య అభినందించినట్లు జిపి కార్యదర్శి తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన సూడి శ్రీనివాస్ రెడ్డి



**పస్ర ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన మువ్వ సాంబశివరావు(50) గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకునన మండల ఎంపీపీ సూడీ శ్రీనివాస్‌రెడ్డి గురువారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సాంబశివరావు మరణించడం చాలా బాధాకరం అని, వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి, అనిశెట్టి రామకృష్ణ, ఎల్లవుల శేఖర్, చుంచు యాకోబు, పసుల సమ్మయ్య, ఊటుకూరు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మచ్చాపూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం**

**వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి**

**మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



సహాజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలి పారు. గురువారం మచ్చాపూర్ గ్రామం లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. సరైన టైంలో వెద్య పరీక్షలు చేయించుకుని ట్రీట్మెంట్ తీసుకోవాలని డాక్టర్ సుకుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులపై అవగాహన ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి వ్యాధులు ప్రభలే అవకాశం అధికంగా ఉటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, కాచి వడకట్టిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితమైన నీటిని తాగాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామని, వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించామని, చిన్నపాటి జ్వరం వచ్చిన ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్య పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నామన్నారు. మండల వైద్య కేంద్రంలోని అన్ని వైద్య పరీక్షలకు సంబంధించినవి అందుబాటులో ఉన్నాయని వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉంటున్నారని ఆయన అన్నారు. అనంతరం పంచాయితీరాజ్ శాఖ ఇతర శాఖలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల సహాకారంతో కూడా తీసుకొని వ్యాధులను కట్టడం చేసినందుకు కృషి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, సురేష్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తపాల సేవలపై అవగాహన సదస్సు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండలంలోని పసర తపాల కార్యాలయంలో, శుక్రవారం ములుగు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఆఫీస్ సిహెచ్ రామమూర్తి పోస్ట్ ఆఫీస్ ద్వారా అందుకున్న సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమం శుక్రవారం పసర సబ్‌పోస్ట్ ఆఫీస్ తపాల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రజలకు మారుమూల ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న తపాల శాఖ యొక్క సేవలు చేపడుతున్న కార్యక్రమంపై పసర సబ్ పోస్ట్ ఆఫీస్ మరియు గోవిందరావుపేట సబ్ పోస్ట్ ఆఫీస్ సాయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఈ సమస్య ద్వారా తపాల శాఖ నిర్వహిస్తున్న పొదుపు ఖాతాలు పాలసీలు ఇన్సూరెన్స్ మరియు సర్టిఫికేట్ గురించి ప్రజలకు విస్తృతస్థాయి సదస్సు పసర శుక్రవారం నిర్వహిస్తునట్లు ములుగు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ సిహెచ్ రామ్మూర్తి తెలిపారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలి




**మహముత్తారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని మహబూబ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్తారం-మహదేవపూర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం అవగాహన కర్యాక్రమం నిర్వహించారు. బ్యాంకు సేవలు, పొదు చెల్లింపులు, గృహ బడ్జెట్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మహబూబ్‌పల్లి సర్పంచ్ మధూకర్, బాలకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభాలో ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా బాలికల గురుకుల పాఠశాలలో గురువారం హింది దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు మూడు లఘు నాటికలను ప్రదర్శించారు. హిందీ భాష గొప్పతనాన్ని ప్రతిబింబించేలా నృత్యాలు, పాటు, ఉపన్యాసాలు జరుపుకున్నారు. హిందీ భాష గొప్పతనాన్ని వర్ణిస్తూ హిందీ భాషోపాధ్యాయురాలు ఐ.రాజమణి ప్రిన్సిపాల్ చల్ల సునీత ఉపన్యసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, హిందీ భాషోపాధ్యాయురాలు రాజమణి, సుజాత, కవిత, నళిని, నాజియా, అరుణ, లక్ష్మీ, మణిమాల, సరిత, శ్రీలత, శిరీష, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# పీహెచ్‌డీ ప్రవేశాలపై అనవసర రాద్ధాంతం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

కేయూలో పీహెచ్‌డీ అడ్మీషన్లను వివాదాస్పదంగా చూపెడుతూ కొంతమంది చేస్తున్న ఆందోళన కార్యక్రమాల వెనుక కుట్ర దాగి ఉందని పీహెచ్‌డీ పరీక్షల నిర్వహణ, అడ్మిషన్ల ప్రక్రియలలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సక్రమంగానే జరిగాయని గురువారం కేయూలోని మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కాంట్రాక్టు అధ్యాపకుల సమావేశంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌డీ అడ్మిషన్ కేటగిరి 2లో అక్రమాలు జరిగాయని గత పదిరోజులుగా కేయూ క్యాంపస్‌లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఐతే విశ్వవిద్యాలయంలో జరిగిన అడ్మిషన్ల ప్రక్రియ ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగానే జరిగిందని, దీనిని భూతద్దంలో పెట్టిచూపడం సమంజసం కాదని విద్యార్థులు ఈవిషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ఉపకులపతితో చర్చించి సమస్యను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని ఐతే సమస్యలను జటిలం చేయకుండా విద్యార్థులు కలిసికట్టుగా మరొకసారి ఉపకులపతితో చర్చించి సమస్యలను పరిష్కరించేదిశగా ఆలోచన చేయాలని అన్నారు. ఎక్కడైనా పొరపాటు జరిగినట్లు అనిపిస్తే దానిపై దిద్దుబాటు చర్యలు చేపట్టుకునే అవకాశం ఉందని కాబట్టి విద్యార్థులు ఈసమస్యను ఇంతటితో వదిలేయాలని శ్రీధర్ కుమార్ లోధ్ సూచించారు. పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియలో ఉపకులపతితో ఆచార్య తాటికొండ రమేష్‌కు గాని రిజిస్ట్రార్‌కు గానీ సంబంధం లేదని పూర్తిగా అడ్మిషన్ ప్రక్రియ ఆయా విభాగాల ఆధ్వర్యంలో డీన్ల పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. ప్రతిభ, సామాజిక న్యాయం, విశ్వవిద్యాలయ నిబంధనల ఆధారంగానే ప్రవే



శాలు జరిగాయని, అందులో భాగంగానే కొంత మంది కాంట్రాక్టు అధ్యాపకులకు ప్రవేశాలు లభించాయన్నారు. ప్రవేశాలలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణాన్ని నెల కొల్పడానికి కృషిచేస్తున్న ఉపకులపతిని బాధ్యులను చేయడం సమంజసం కాదన్నారు. ఏదేమైనా విశ్వవిద్యాలయంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించే దిశగా విద్యార్థులు ముందుకు రావాలని శ్రీధర్‌కుమార్ లోధ్‌పేర్కొన్నారు. సమావేశంలో సాయితరుణ్, అమరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అజెండా అందచేత

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ రూపొందించబోతున్న బీసీ డిక్లరేషన్‌లో పొందుపర్చాల్సిన అంశాలపై బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు బీసీ డిక్లరేషన్ కన్వీనర్ కత్తి వెంకటస్వామికి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నివేదిక అందచేశారు. ఈసందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి అభివృద్ధికి





తొమ్మిది అంశాలపై నివేదికు కాంగ్రెస్ పార్టీకి అందచేశానని తెలియచేవారు. నివేదికలో ముఖ్యంగా విద్య, బడ్జెట్ వృత్తులు, రిజర్వేషన్లు, వృత్తులకు ప్రత్యేక బ్యాంకు బీసీలకు సబ్‌ప్లాన్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, బీసీ ఎంటర్ ప్రీ నియర్‌షిప్, ఫెడరేషన్లు, కార్పోరేషన్లు, సంచార జాతులు వ్యక్తిగత రుణాలకు సంబంధించిన తొమ్మిది అంశాలపై నివేదిక అందచేశామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే విధంగా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ చేశారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బీసీ అజెండానే గెలుపు ఓటములను నిర్ణయించబోతుందని తెలియచేశారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



వరంగల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

వరంగల్ హంటర్‌రోడ్డులోని దర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక గురుకులంలో హిందీభాషా దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధికార భాషలు మొత్తం 22లో హిందీ ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించు కున్నదని, ప్రతీ ఒక విద్యార్థి మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఒకటి ప్రాంతీయభాష రెండు జాతీయ భాష, మూడు అధికార భాష నేర్చుకున్నట్లయితే జీవితంలో విజయాన్ని సాధించగలరి ఉద్బోదించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు భాష ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఒకభాషను మాత్రమే కాకుండా అనేక భాషలు నేర్చుకోవడం వలన భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయని, హిందీ భాషమీద పట్టును సాధించగలిగితే విద్య, ఉద్యోగం నిమిత్తమైన ఏ కారణం చేతనైనా ఇతర రాష్ట్రాలకు వెళ్లినా హిందీ భాష చక్కగా తోడ్పడుతుందన్నారు. ఈసందర్భంగా హిందీ భాషకు సంబధించిన సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి వెంకటేశ్వర్లు, సుమిత, రేఖ, సునిత, రమేష్, శ్రీలత, కృష్ణవేణి, వాసవి, శైలజ, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఎన్‌ఆర్‌ఐ పరామర్శ



దుగ్గొండి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాండవుల రమేష్ ఇటీవల చెరువులో పడి మృతి చెందారు. గురువారం మృతుని కుటుంబాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్‌ఆర్‌ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ పరామర్శించి రూపాయలు 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల సురేష్, జిల్లా నాయకులు బుస్సాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాధి మృతి

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిబ్ కోర్టులో సీనియర్ న్యాయవ్యాధిగా పేరున్నా ప్రముఖ న్యాయవ్యాధి గుల్ల అశోక్ గురువారం తెల్లవారు జామున గత కొన్ని రోజులు నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అశోక్ గురువారం మృతి చెందాడు. ఆయన మృతికి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పిఎసిఎస్ రాష్ట్ర కార్యదర్శి గుండాల మధన్‌కుమార్‌లు సంతాపం తెలిపారు. అదేవిధంగా సీనియర్ న్యాయవ్యాధులు పలు రాజకీయ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

## విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన హిందీ భాషా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విజ్‌డమ్ హై స్కూల్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. మన జాతీయ భాషయైన హిందీ లిపి దేవనగరి అని, హిందీ నేర్చుకోవడం ద్వారా మనం మన దేశంలోని అన్ని ప్రాంతాలకు వెళ్ళగలమని, ఇది అత్యంత సరళమైన భాష అని పాఠశాల డైరెక్టర్ జావేద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. తదనంతరం పాఠశాలలోని హిందీ అధ్యాపకులైన ఇలియాస్, ఫర్జానా, రియాజ్, యాస్మిన్‌లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇన్చార్జ్ నాజియా, హారిక, వీరభద్రయ్య, అరుణ, రవీందర్, రాజేష్, ప్రశాంత్, రియాజుద్దీన్‌లు పాల్గొన్నారు.







## జాతీయ ఉద్యమానికి హిందీభాష కీలకపాత్ర పోషించింది



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

భారత జాతీయ ఉద్యమానికి హిందీ భాష ఎంతగానో దోహదం చేసిందని, భారతీయ భాషల్లో అత్యధిక భాగం మాట్లాడే భాషల్లో హిందీ ఒకటని భాష దేశ సమైక్యతకు సమగ్రతకు తోడ్పడే విధంగా ఉండాలని కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. గురువారం జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య రమేష్ హాజరై మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవంను ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారని, భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీభాష ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్పూర్తితో 1949, సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారని ఆయన తెలిపారు. భాషను పరిరక్షించుకోవాల్సిన పరిస్థితులు నేటి యువతరంపై ఆధారపండి ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, హిందీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రమాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ చిర్రరాజు, డా.సదాశివ, డా.శేషు, కళాశాల పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి అరెస్టు బీఆర్‌ఎస్ పతనానికి నాంది!

పరకాల, ప్రభాతవార్త:



బీజేపి పార్టీ రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డి అరెస్టు బీఆర్‌ఎస్ పతనానికి నాంది అని పలువురు బీజేపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్తానిక పాత ఏటిఎమ్ సెంటర్ ఏరియాలో గురువారం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. శాంతియుతంగా 24 గంటల నిరాహార దీక్ష చేస్తున్న కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడం కేసీఆర్ పాలనకు అంతమని అన్నారు. పోలీసులు బీఆర్‌ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. ఆ పాలనను అంతం చేయాలంటే కేసీఆర్ పాలనను ప్రజాస్వామ్య రీతిలో ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. అందుకు బీజేపియే సరియైన పార్టీ అన్నారు. బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయంగా వినాయక చవితి జరుపుకోవాలి

పరకాల, ప్రభాతవార్త:

భాద్రపద శుద్ధ చవితి(ఈ నెల) నాడు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ డా.ఎన్ విద్యాసాగర్ తెలిపారు. ప్రతి సంవత్సరంలాగే పరకాలలో వాడవాడల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి చక్కటి భక్తి శ్రద్ధలతో గణేశుడిని పూజించి, నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతి రోజు నిష్టగా పూజలు చేసి నైవేద్యంగా ఒక పండైనా సమర్పించాలని అన్నారు. వినాయక మండపాన్ని మామిడి ఆకులతో, పూల తోరణాలతో అలంకరించుకోవాలన్నారు. అలాగే సాంప్రదాయబద్ధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఆధ్యాత్మికతను, భక్తిభావాన్ని పెంపొందించేలా నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని విద్యాసాగర్ కోరారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య**

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర పిలుపులో భాగంగా గురువారం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐఎంఎ హాల్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ 1945 నుంచి 1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగింది. ఆ క్రమంలో నెహ్రూ సైన్యం మరియు నైజాం ప్రభుత్వ పోలీసులు గుండాలు దౌర్జన్యాలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలు 4 వేల మంది మరణించడం జరిగింది. ఆ సందర్భంగా ఆ పోరాటం ద్వారా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను సాధించుకొని భూమి లేని పేదలందరికీ పంపిణీ చేయడం జరిగింది. 4 వేల గ్రామాలలో ఈ పోరాటం కొనసాగింది. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం వీర తెలంగాణ రైతాన్న సాయుధ పోరాటం మహారాష్ట్రలోని కొంత ప్రాంతం కర్ణాటకలోని కొంత ప్రాంతం మిగతా తెలంగాణ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ ఆనాడు బ్రిటీషర్లు, నిజాం దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారని



దాని ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు భూక్య సమ్మయ్యన, మంజుల సాయిలు, అనంతగిరి రవి, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కుదురుపాక రాములు, మద్ది అశోక్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ జగన్నాథం, కార్తీక్, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, తల్లపల్లి ప్రవలిక, గణిపాక ఇంద్ర, బి. లక్ష్మి, కలకోటి అనిల్, గణిపాక విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాష దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక సిద్ధార్థ గురుకులంలో హిందీ భాష దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ కంది గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అందం కర్ణాకర్ రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు బోనగల రమేష్ గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, గణేష్, పొన్నం రమేష్, కిషన్, రవి తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో..**

మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎం జన్నపురెడ్డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హిందీ ఉపాధ్యాయులు టి మురళీ, ఓ కృష్ణ సమన్వయ కార్యకర్తలుగా వ్యవహరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, స్కిట్, ఉపన్యాస, పాటల పోటీలు, నాటక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమారాణి, ఉపాధ్యా యులు పర్వత రమణారావు, గొడుగు శ్రీనివాస్, కుంటపల్లి సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, వేముల పాల్గొన్నారు.

## సొసైటీ మాజీ డైరెక్టర్ మృతి పట్ల విచారం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ ప్రముఖ న్యాయ్యాధి గుల్ల అశోక్ కుమార్ మృతి పట్ల పాలకవర్గం విచార వ్యక్తం చేసింది. నర్సంపేట మండలం రాజపల్లె గ్రామానికి చెందిన ఈ మేరకు విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అక్కడికి చేరుకొని ఆయన మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. న్యాయవ్యాధిగా కొనసాగుతూ మరోపక్క రైతులకు సేవ చేయాలనే లక్ష్యంతో గతంలో అశోక్ కుమార్ సొసైటీ డైరెక్టర్గా గెలుపొందిన సొసైటీ వైస్ చైర్మన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఇతని భార్య గూళ్ళ సొసైటీలో డైరెక్టర్‌గా కొనసాగుతోంది. ఎంతోమంది ఆయన అకాల మృతి తీరలోటని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో చైర్మన్ వెంట సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, ఇస్లావత్ ఫూల్‌శంకర్, మహమ్మద్ బషీర్, కంచ కోమల, మంచాల సరిత వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో చిట్టె రవి, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది



దుగ్గొండి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

క్రీడలలో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని స్పెషల్ ఆఫీసర్ మంజుల అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు జెఎన్ స్టేడియంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో పి. సరస్వతి, డి సమీర, యస్‌పిలు గెలుపొందారు. విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో స్నేహభావం పెరుగుతుంద న్నారు. ఆటలలో శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. క్రమశిక్షణతో ఆడితో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీసీసీ సభ్యునికి పితృవియోగం

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్‌కు పితృవియోగం జరిగింది. ఆయన తండ్రి పెండెం ఆనంద్ అనారోగ్యానికి గురై గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. పెండెం ఆనంద్ తండ్రి స్వర్గీయ పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొందిన వ్యక్తి. అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుడిగా పేరున్నావారు. పెండెం ఆనంద్ టీడీపి పార్టీలో కొన్ని సంవత్సరాలుగా పని చేశారు. ఆయన భార్య పెండెం రాజేశ్వరి నర్సంపేట జెడ్పిటిసిగా కొనసాగారు. ఆనంద్ మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. కాగా ఆనంద్ దహన సంస్కారాలు నేడు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## హిందీ భాషను కాపాడుకోవడం మన అందరి బాధ్యత



నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశ జాతీయ భాష హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు ఆ భాషను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని నందిగామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి యాకుబ్ రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో గురువారం హిందీ భాష దివస్ కార్యక్రమం హిందీ భాష పండితురాలు(ఉపాధ్యాయురాలు) సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందీ భాష భారత దేశ జాతీయ భాష అని ఈ భాషను ప్రతి భారతీయుడు తప్పనిసరిగా నేర్చుకోవడం అవసరమన్నారు. రాష్ట్రాల మాతృభాషలు నేర్చుకోవడం మాట్లాడడంతో పాటు అంతే ప్రాముఖ్యత హిందీ భాష నేర్చుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు హిందీ భాషలో పాటలు పాడడం, ముత్యాలు చేయడం హిందీ భాష ప్రాముఖ్యతపై ఉపన్యాసం ఇవ్వడం పలువురిని అలరించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయురాలను ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రమాదేవి, కిషన్, ఉమా, పర్వీన్, స్వప్న, వీరాచారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే యువతకు ఉపాధి

**-మాజీ ఎమ్మెల్యే దొంతి**



నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

యువతకు ఉపాధి కల్పన ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ వివిధ పార్టీలకు చెందిన 15 మంది యువకులు గురువారం నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేటి భరత్, ప్రోత్సహించార్జ్ మామిండ్ల రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రేవూరి పరామర్శ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన అరిగెల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆమె మృతి పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట పార్లమెంట్ కో కన్వీనర్ జాటోతు సంతోష్ నాయక్, నియోజకవర్గం ఇంచార్జి వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సతీష్, పెంచాల నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నెక్కొండ మండల అధ్యక్షుడు సింగారపు సురేష్ , చెన్నారావుపేట మండల కన్వీనర్ దామెరొప్పుల శేఖర్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, పోతరాజు రాజు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి శక్తి కేంద్ర ఇన్చార్జులు దామెరొప్పుల శీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరమల్ల మహేందర్, యూత్ అధ్యక్షుడు సింగిరెడ్డి సురేష్, నాగపురి రాంబాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామానికి రాష్ట్రస్థాయి అవార్డు

**-మంత్రిదయాకర్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ సురేష్**



నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో వరంగల్ జిల్లా మండలంలోని రాంపూర్ గ్రామం రాష్ట్ర స్థాయిలో ఇటీవల ఎంపికయింది. దీంతో హైదరాబాదు రాజేంద్రనగర్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా గురువారం రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్‌కు పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కు అవార్డును అందజేయడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పోటీపడి రాంపూర్ గ్రామంలోగా ముందు వరుసలో ఉండి అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్, సుల్తానియా, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ హనుమంతరావు, డిఆర్‌డిఓ సంపత్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కూచన్న ప్రకాష్, ఎస్‌బిఎం కో ఆర్డీనేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిని కలిసి గండ్రకోట

**బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

**ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేస్తా**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్**

ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా ఎంపికైన కాకులమర్రి లక్ష్మణ్ రావును బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు, ఎంపీపీ భర్త గండ్రకోట సుధీర్ యాదవ్ గురువారం హన్మకొండలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేష్‌లతో కలిసి లక్ష్మణ్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గండ్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ములుగు జిల్లా బిఆర్ఎస్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన లక్ష్మణ్ బాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. సిఎం కేసిఆర్ పారదర్శకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లా ప్రజల్లోకి తీసుకుపోయి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పాటుపడుతానని ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం



కేసిఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి, ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ గా మార్చారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని గండ్రకోట సుధీర్ యాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ రావు, వలీబాబా, సర్పంచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా బిజెపి రాస్తారోకో

**రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బి. జవహర్ లాల్**

**మండల అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి గౌడ్**

**మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్**

వెంకటాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : కేసిఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయాడని, వారికోసం నిరుద్యోగ భృతి ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దీక్ష చేస్తే అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వెంకటాపూర్ మండల తాళ్లపాడులో బిజెపి మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. రాస్తారోకో నిర్వహించారు. కార్య క్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కిషన్ రెడ్డి అరెస్టు అక్రమమని అన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ నియంత పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు కేసిఆర్ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, కాసర్ల సురేష్, సీనియర్



నాయకులు వైద్యుల తిరుపతి రెడ్డి, తక్కళ్లపలి సుమన్ రావు, మండల ఉపాధ్యక్షుడు కారుపోతుల దేవేందర్ గౌడ్, మండల కోశాధికారి పైడాకుల మల్లేశ్, మండల నాయకులు కవ్వాల శ్రీనివాస్, తంగెళ్లపల్లి శ్రీధర్, గువ్వ శరత్, సోనాసింగ్, జవహర్ నగర్ బూత్ కమిటీ అధ్యక్షులు టి. రాజు, బూత్ అధ్యక్షులు దాసరి రాజు, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

**జడ్పీ చైర్మన్ నాగజ్యోతికి వినతి పత్రం**

**అందజేసిన జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్**

ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : ములుగు పట్టణ కేంద్రంలో ఉన్న అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని కోరుతూ ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు పట్టణానికి 1000 ఇండ్లు మంజూరు



చేయాలని ఆయన కోరారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గతంలోని 95 డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తి కాలేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ వెంట బిఆర్ఎస్ నాయకులు రమేష్ రెడ్డి, వేముల బిక్షపతిలు ఉండగా, ఈ కార్యక్రమంలో గద్దల లక్ష్మీ, రత్న, ఝాన్సీ, విజయ, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి ఆశిస్సులు ఎవరికి..?

**ప్రహల్లాద్‌కా, తాటి క్రిష్ణకా..?**

**రోజు రోజుకూ మారుతున్న రాజకీయ సమీకరణాలు**

మంగపేట సెప్టెంబర్14, ప్రభాతవార్త



ములుగు నియోజక వర్గంలో మాజీ ఎంపీ, ఖమ్మం జిల్లా ఇంచార్జి బిజేపీ నాయకులు గరికపాటి మోహన్‌రావు ఆశిస్సులు ఎవరికి అంటే తెలియని పరిస్థితి నెలకొంది. ములుగు నియోజక వర్గంలో బిజేపీ టికెట్ ఎవరికి ఇవ్వాలన్నా గరికపాటి మోహన్‌రావు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది ఎవరికి టికెట్ ఇవ్వాలన్నా బిజేపీ అధిష్టానం ఆయన్ను సంప్రది ంచాల్సిందే ఆయన్ను నమ్ముకుని కొందరు పార్టీలో చేరారు. ఆసమయంలో నాఆశిస్సులు నీకే ఉంటాయని వారికి అభయహస్తం ఇచ్చినట్లు సమాచారం. ఆశావాహుల్లో ఆంధోళన మొదలైంది. మంగపేట మండలానికి చెందిన తాటి క్రిష్ణ బిఆర్ఎస్ పార్టీలో ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశించి రాక పోవడంతో పార్టీని వ్యతిరేకించి గరికపాటి మోహన్‌రావు ఆశిస్సులతో బిజేపీలో చేరారు. అప్పటి నుండి ములుగు జిల్లాలో పార్టీని బలోపేతం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో తనకు ప్రాధాన్యత లేదని మొదటి నుండి తన గళాన్ని వినిపిస్తూ వస్తున్న మాజీ మంత్రి తనయుడు, అజ్మీరా ప్రహల్లాద్ చివరకు అందరూ ఊహించిన విధంగానే ఆయనకు అధిష్టానం టికెట్ కెటాయించకుండా కొత్తగా పార్టీలో చేరిన జెడ్పీ చైర్మెన్ బడే నాగజ్యోతికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కెటాయించడంతో ప్రహల్లాద్ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనితో అనేక సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పని చేసిన వారి పరిస్థితి ఆంధోళన కరంగా మారింది.

## జిఓ-3ని కచ్చితంగ అమలు చేయాల్సిందే

**జిఓ-3 అమలుకోసం ఐటీడీఏను ముట్టడిచేయక తప్పదని హెచ్చరిక**

**రాజ్యాంగ బద్ద జిఓలను కూనీ చేస్తున్న ఉన్నత అధికారులు**

**ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ డిమాండ్**

ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త: ఏటూరునాగారం మండల కేంద్రంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి చందా. మహేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకుట్ల సుమన్ పాల్గొని మాట్లాడుతూ .. ఐటీడీఏ పిఓ, జిఓ నెం.3ని అమలు చేయటం లేదని ఐఏఎస్ అధికారి ఐటీడీఏ పిఓ గా ఉన్నకాని, ఆదివాసీ రాజ్యాంగ బద్ధమైన జిఓలు అమలు చేయకపోవడం గిరిజన చట్టాలు, జీఓల మీద పరైన అవగాహన లేవపోవటమే ప్రధాన కారణమని అన్నారు. ఈరోజు గౌరవ దేశ సర్వోన్నత న్యాయస్థానం జిఓ.3ని కొట్టివేయలేదని 50%కి మించకూడదనే స్పష్టంగా చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత అధికారులు జిఓ.3ని ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నత అధికారులు మీద ఉన్నదని అన్నారు. జిఓ.3ని అమలు చేయకపోవటం వల్ల ఆదివాసీలు ఉద్యోగ అవకాశాలు మరియు ప్రస్తుత ఉపాధ్యాయులు ప్రమోషన్ ట్రాన్స్ఫర్మర్స్ ఆగిపోయాయని, మైదాన ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు, ఏజెన్సీ ప్రాంతానికి బదిలీలు చేస్తున్నారని, దీనికి కారణంగా భవిశ్యత్ తరాల ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఐటీడీఏ పిఓ మీద తన సహానాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ భూపోరాట కమిటి రాష్ట్ర నాయకులు పొడుగు రామారావు, కొటే సంతోష్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## గౌస్‌పల్లి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

**మంత్రి దయాకర్ రావు చేతుల మీదుగా**

**అవార్డు తీసుకున్న సర్పంచ్ గోల్కొండ శైలజ**



ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : రాష్ట్ర స్థాయి స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ అవార్డు-2023 పురస్కరించుకొని ములుగు మండలంలోని మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీలో ఆరవ స్థానంలో నిలిచింది. ఈ అవార్డును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్, పంచాయతీ కార్యదర్శి ఎమ్డీ. ఉస్మాన్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రసూనా రాణి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, ఎంపీడీఓ ఇక్బాల్ హుస్సేన్, ఎస్‌బిఎం ఐఈసీ శారున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరుకై

**సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ**

ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటుకై చొరవ చూపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్కకు గురువారం వినతి పత్రం ఇచ్చారు. జిల్లా కేంద్రంలో హాస్టల్ లేదని పేద మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, జిల్లా కమిటీ సభ్యులు బైరేస్, స్వామి, రవితేజ, రాజేశ్, బాలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు గ్లాసులు పంపిణి చేసిన టీచర్

**అభినందించిన హెచ్.ఎం బండి సురేష్**

వెంకటాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జావా త్రాగడానికి రామారావు పల్లె ప్రధానోపాధ్యాయులు బిల్ల స్రవంత్ తన స్వంత ఖర్చులతో గురువారం 50 గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం తన స్వంత డబ్బులు వెచ్చించి గ్లాసులు కొనుగోలు చేసి అందజేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్, సుధాకర్, భాను ప్రకాశ్, ఝాన్సీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్ ఆపరేటర్లపై తీవ్రమైన పని ఒత్తిడి

## 100 మందికి 56 మంది మాత్రమే ఉన్నారు

### రాత్రి పగలు విధి నిర్వహణతో ఆరోగ్య సమస్యలు



ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో విద్యుత్ సబ్ స్టేషన్‌లలో పనిచేస్తున్న ఆపరేటర్లు పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న వీరు పనిచేసే రోజులు పెరుగడంతో ఇబ్బందికి గురవుతున్నారు. ములుగు జిల్లా లో మొత్తం 31 సబ్ స్టేషన్‌లు ఉండగా ఒక్కొక్క సబ్ స్టేషన్‌లో ముగ్గురు చొప్పున విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. సబ్ స్టేషన్‌లో పనిచేసే ఆపరేటర్లు రాత్రనక పగలనక అప్రమత్తంగా ఉంటూ పనిచేయాల్సి ఉంటుంది. ముప్పయి ఒక్క సబ్ స్టేషన్‌లో మొత్తం 100 మంది ఆపరేటర్లు ఉండాలి కాని ప్రస్తుతం 56 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి కొత్తవారిని రిక్రూట్ చేయకపోవడంతో ఉన్న వారితోనే పనిచేయించాల్సి వస్తుంది. వాస్తవానికి ఒక్కొక్క సబ్ స్టేషన్‌లో ముగ్గురు ఆర్టిసన్స్ (ఆపరేటర్లు), ఒక వాచ్ మెన్ విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. అయితే సబ్ స్టేషన్‌ల సంఖ్యకు అనుగుణంగా సబ్ స్టేషన్ ఆపరేటర్ల నియామకం జరుగడం లేదు. ఈ పరిస్థితి గత ఐదు సంవత్సరాల నుండి ఇలాగే ఉండటంతో ఏంచేయాలో ఎవరికి చెప్పుకోవాలో తెలియని నిస్సహాయత స్థితిలో ఉన్నారు. ఒక విద్యుత్ సబ్ స్టేషన్‌లో పనిచేసే ఆపరేటర్లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయం ఏర్పడిన వెంటనే లైన్ ఇన్స్‌పెక్టర్ లేదా ఇతర అధికారుల ఆదేశం మేరకు ఎల్‌సీ ఇవ్వాల్సి ఉంటుంది. తిరిగి పని పూర్తి అయిపోగానే ఎల్‌సీ రిటర్న్ తీసుకోవాల్సి ఉంటుంది. వినియోగదారులు, రైతులు ఫోన్ చేస్తే వారికి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఒక్కో సబ్ స్టేషన్‌లో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే ఆపరేటర్లు ఉండటంతో నెలలో కనీసం 15 రోజుల వరకు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. పని ఒత్తిడి కారణంగా ఆపరేటర్లు చాలా మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు చొరవ చూపి, సబ్ స్టేషన్‌లకు సరిపడా ఆపరేటర్లు ఉండేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, కొత్త ఆపరేటర్ల నియామకం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు 11 రోజులకు చేరాయి. ములుగు ఎమ్మెల్యే సీతక్క దీక్షా శిబిరాన్ని సందర్శించి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 17 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ స్పందించడం లేదని ఆమె తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, ఆ లోపు కనీస వేతన స్కేలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికి రూ. 10 లక్షల భీమా సౌకర్యం, 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగినిలకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని సీతక్క తెలిపారు. కాగా దీక్షా శిబిరాన్ని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి శిరువ సతీష్, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. విజయ కుమార్, ఎస్టీయు మండల అసోసియేట్ ప్రెసిడెంట్ లకావత్ బాలాజీ పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్య క్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.



# టెట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### 6పరీక్షా కేంద్రాల్లో 2599అభ్యర్థులకు ఏర్పాట్లు పూర్తి

### పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్ అనుమతి లేదు

### బ్లాక్‌బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే పరీక్షకు హజరు కావాలి

### ప్రతి పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు పాటించాల్సిన సూచనలతో ప్లెక్సీ ఏర్పాటు

### టెట్ పరీక్ష నిర్వహణపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టెట్ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం ఇల్లందు క్లబ్ హౌస్‌లో టెట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సెప్టెంబర్ 15న నిర్వహించే టెట్ పరీక్ష నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేయాలని, జిల్లాలో టెట్ పరీక్ష ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో రాత పరీక్షకు హజరుకానున్న విద్యార్థుల కోసం 6పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9:30నుంచి 12గంటల వరకు మొదటి పేపర్‌కు 1421మంది అభ్యర్థులు, మధ్యాహ్నం 2:30నుంచి 5గంటల వరకు నిర్వహించే రెండవ పేపర్‌కు 1178మంది అభ్యర్థులు హజరవుతారని, అభ్యర్థులు బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే పరీక్షకు హజరు కావాలనీ కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు పాటించాల్సిన సూచనలు వివరిస్తూ ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల సీటింగ్ వివరిస్తూ అంటించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్దకు ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ అనుమతి లేదని, పరీక్ష కేంద్రం లోపలికి మీడియాకు అనుమతి లేదని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి అభ్యర్థిని సరిగ్గా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించాలని, కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సమీపంలోని జిరాక్స్ షాపులు మూసివేయాలని, ఓఎంఆర్ పత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన బందోబస్తు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం ఉండే విధంగా చూడాలని పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం 6మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 78మంది ఇన్విజిలేటర్లు, 28మంది హల్ సూపరింటెండెంట్లను, 6గురు డిపార్ట్‌మెంట్ అధికారులను, 2రూట్ల ద్వారా ఇద్దరు రూట్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించామని, వీరందరూ నిబంధనలు తూచి తప్పకుండా పాటిస్తూ సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 8:30గంటల నుండి 9:30వరకు, మధ్యాహ్నం 1:30గంట నుంచి 2:30గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈవిషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు. హల్ టిక్కెట్‌పై ఫోటో/సంతకం లేని అభ్యర్థులు గెజిటెడ్ అధికారి చేత ధృవీకరించబడిన 3పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జిల్లా విద్యాశాఖ అధికారితో కౌంటర్ సైన్ చేయించి హజరు కావాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, లాగరిథమ్ పట్టికలు, కాలిక్యులేటర్, పేజర్, సెల్‌ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. ఈకార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఇఓ రామ్‌కుమార్, రూట్ ఆఫీసర్లు అవినాష్, అనిల్ కుమార్, హల్ సూపరిండెంట్లు ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి



మామునూర్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునూర్ గ్రామానికి చెందిన బెటాలియన్ డిఎస్పి మన్నె బిక్షపతి తల్లి మన్నె ఉప్పలమ్మ, 44 డివిజన్ లోని అల్లిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి చందర్ రావు, ముప్ప శారద లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశ దిన కర్మ కార్యక్రమాలకు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ డివిజన్ లోని ప్రతి నాయకులు కార్యకర్తల కుటుంబాలకు సాధక బాధకాలలో అండగ, తోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, దోపతి జయపాల్ రెడ్డి, సొసైటి డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, మాజి సర్పంచ్ పోశాల సదానందం, ఈద ప్రభాకర్ జయశంకర్, మేకల దానియేవల్, మేకల రాణి జగపతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు అందించడం ఒక అదృష్టంగా భావించాలి..

### మారుమూల ప్రాంతాల ప్రజలకు కార్పోరేట్ తరహా వైద్యం అందించేలా కృషి చేయాలి

### జిల్లాకేంద్రంలో వైద్యులు ఉండేందుకు మౌళిక సైకర్యాల కల్పనకు కృషి చేస్తాం..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

వైద్యం కోసం మారుమూల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లాలోని 100పడకల హస్పిటల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా వైద్యం చేపించుకోవడానికి వచ్చిన మహిళలతో మాట్లాడారు. వారికి ఉన్న జబ్బును బట్టి పేరు నమోదు చేసి సంబంధిత వైద్యునికి సిఫారసు చేసేలా చర్యలు తీసుకోవాలని, రోగి యొక్క స్థితి గతులకు అనుగుణంగా సంబంధిత వైద్యులు ట్రీట్‌మెంట్ అందించి రోగికి తగు సూచనలు చేయాలన్నారు. అనంతరం వైద్యులతో సమీక్షా నిర్వహించి తగు సూచనలు చేశారు. మారుమూల ప్రాంత ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అలాగే 100శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పిటల్‌లో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే వైద్యులు ఉండేందుకు తగు మౌళిక సదుపాయాలను సమకూరుస్తామని కలెక్టర్ కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ధనసరి శ్రీరామ్, హస్పిటల్ డిసిహెచ్ఎ నవీన్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ అధికారుల మాటున కెసిఆర్ పాలన నడుస్తుంది

## విద్యార్థులపై లాఠిఛార్జ్ దేశ ఔన్నత్యానికి ప్రమాదం
## కిషన్ రెడ్డి దీక్ష బగ్నం రాజకీయ కక్షలో భాగమే
## అరెస్టులతో అవినీతి పాలనను కాపాడు కోలేరు
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకుని అరాచక పాలన కొనసాగిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. బుధవారం హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర అద్యక్షులు గంగారపు కిషన్ రెడ్డి నిరుద్యోగులకు మద్దతుగా చేపట్టిన దీక్షను కెసిఆర్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని బగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద జిల్లా బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజలపై విద్యార్థులపై దాడులు చేయించడం కెసిఆర్ పాలనకు నిదర్శనం అన్నారు. నిళ్ల నిధులు నియామకాలు రాష్ట్రంలో ఒక్క కెసిఆర్ కుటుంబానికి తెలంగాణ ఎమ్మెల్యేలకు ఎంపిలకు మంత్రులకు వర్తింప జేసుకున్నారని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర అద్యక్షులు కిషన్ రెడ్డిని అరెస్ట్ చేయడం నిరసన దీక్షన బగ్నం చేయడం రాజకీయకక్ష సాధింపులో భాగమేనని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబం ఒక్కటే అవినీతితో బాగుపడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందకుండా చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకోసం పని చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులతో కెసిఆర్ కుటుంబం పాలనలో నాయకులు అవినీతి అక్రమాలకు ఉపయోగించు కుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజానీకం యువత నిరుద్యోగులు కవులు కలాకారులు కెసిఆర్ అవినీతి పాలనపై తిరుగుపాటు చేయకపోతే తాగు బోతు తెలంగాణ, ఆత్మ హత్యల తెలంగాణ, అవితీతితో కూడిన తెలంగాణను రాబోవు భవిష్యత్తు తరాలు చూడాల్సిన ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, నాయకులు వన్నాల వెంకటరమణ, బైరి మురళి కృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాదాసు రాజు, సోషల్ ఐటి సెల్ కన్వీనర్ ఆడెపు వేంకటేష్, ఓబీసీ మోర్చాల నాయకులు, కార్పొరేటర్ కాంటెస్టేడ్ అభ్యర్థులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

## ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్



**ఐనవోలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకుడు కెఆర్ నాగరాజును ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్దికి పాటుపడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల వేళ వచ్చి బురద జల్లి ప్రజల మెప్పు పొందాలని చూస్తేఎవరేంటో తెలియని స్దితిలో ప్రజలు లేరన్నారు. ఎన్నికల సమయం వస్తే డబ్బు సంచులు తీసుకుని వచ్చిన పారాఘూట్ నాయకులు మాకు కొత్తేం కాదని ఇలాంటి వారికిబుద్ది చెప్పి సాగనంపిన చరిత్ర వర్దన్నపేట గడ్డదన్నారు. నాటి సమైఖ్య పాలకుల చేతిలో కీలు బొమ్మగా మారి సాకులు చూపి ఎన్ కౌంటర్లు చేసి ఎన్నో కుటుంబాల ఉసురు పోసుకున్న నీ చరిత్ర ఎరుగని వారు లేరని విమర్శించారు. రాజికీయాలు రాజకీయంలా చేయి అతితెలివి తేటలతో బ్లాక్ మెయిల్, బురద జల్లడం ఆధారాలు లేకుండా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, దర్గా సొసైటీ వైస్‌చైర్మన్ మాదాసి బాబు, మండల సమన్వయ కమిటీ సభ్యులు వడిచర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింత అశోక్, నాయకులు జున్న లవన్, మరుపట్ల దేవదాస్, చాట్ల అరుణ్, ఇల్లందుల సమ్మయ్య, జిల్లా సంపత్, రఘు మోహన్, కందిక సూరయ్య, రాములు, ఈద సోమయ్య, జన్ను రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథ కాలనీకి నామకరణం, శంకుస్థాపన





**పోచమ్మ మైదాన్ సెప్టెంబర్14 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో 13 డివిజన్ దేశాయిపేట ప్రాంత పరిధిలో నూతనంగా ఏర్పడిన రంగనాథ్ కాలనీకి నామకరణం, శంకుస్థాపనలు గురువారం జరిగాయి. స్థానిక కార్పొరేటర్లు బస్వరాజు కుమార స్వామి, కావటి కవితలు హాజరై కాలనీ ఆర్చీ వద్ద కొబ్బరి కాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన ఈ కాలనీకి రంగనాథ్ అని నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు వేల్పుల ప్రతాప్ యాదవ్, ప్రెసిడెంట్ ఎస్.నటరాజ్, కాలనీ పెద్దలు ఎస్కె.ఫక్రుద్దీన్, కాలనీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# మార్గదర్శి సేవాసంఘం నూతన భవనం ప్రారంభం





**పోచమ్మ మైదాన్ సెప్టెంబర్14 ప్రభాతవార్త**

వరంగల్ ఉర్సు గాంధీనగర్‌లోని మార్గదర్శి సేవా సంఘం వార్షికోత్సవంలో భాగంగా నూతన భవనాన్ని ఎంఎల్‌ఎ నన్నపునేని నరేందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి సేవా పరపతి సంఘం దినాదినాభివృద్ధి చెంది అన్ని వర్గాల వారికి ఆదర్శ ప్రాయంగా నిలిచి సమిష్టి కృషజతో పాటు సేవా అంకిత భావంతో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ 22వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా భవిష్యత్‌లో ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మార్గదర్శి సేవా సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ పిఎసిఎస్ చైర్మన్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులతో పాటు సేవా సంఘం అధ్యక్షులు గడ్డం మహేందర్, ఉపాధ్యక్షులు బూర మహేష్, కార్యదర్శి, సహాయ కార్యదర్శి కార్గవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ధర్నాకు బిఎస్పీ మద్దతు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు బిఎస్పి పార్టీ నాయకులు మద్దతు పలికారు. గురువారం బి.ఎస్.పి పార్టీ మండల అధ్యక్షులు బస్సు మల్ల రాజు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు గత నాలుగు రోజల నుండి జరుగుతున్న సమ్మెను మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నా టీచర్లు ఆయాలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి మోసం చేస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత బంగారు తెలంగాణలో బతుకులు బాగుంటాయని అనుకున్న కూడా అంగన్వాడీ కార్యకర్తలను గుర్తించకుండా మోసం చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచిర్జ్ నడిగోటి నరేష్, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నీరజ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వంటలపై అవగాహన

**వరంగల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

ఐసిడియస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 42వ డివిజజన్ రంగసాయిపేట అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ శ్రీమతి బత్తిన రమాదేవి అధ్యక్షతన పోషణమాసం కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రోజు తీసుకునే ఆహారంలో బియ్యం కంటే చిరుధాన్యాలైనా కొర్రలు, రాగులు, సజ్జలు, సామలు మొదలగునవి తీసుకోవడం వల్ల షుగరు, బిపి లాంటి మొదలగు దీర్ఘవ్యాధికా రోగాలు రాకుండా ఉండడంతో పాటు ఆరొగ్యంగా ఉంచుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఆటపాటల విద్య 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు నేర్పబడును ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు గ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆటపాటల విద్యను ప్రోత్సహించాలి. అమ్మమ్మ నాయనమ్మలు (వయోవృద్ధుల) తో వారు తీసుకున్న ఆహారపు అలవాట్లు ఎలా తయారు చేసుకోవాలో తల్లులకు పోషణ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ ఆహ్వానం (శ్రీమంతాలు) చేసి, ర్యాలీ నిర్వహించి పోషణ మాసము ప్రతిజ్ఞ చేయించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యశోద, ఆశా శ్రీదేవి, అంగన్వాడి కమిటీ సభ్యులు చందన, శ్రీదేవి, అమీనా, మానస, పరహా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రావు

**-ప్రభుత్వంను బదనాం చేయడమే వారిపని**

**- వైద్యరంగానికి కేసీఆర్ పెద్దపీట**

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే రాష్ట్రాన్ని వైద్యరంగంలో అగ్రగామిగా నిలిపింది సీఎం కేసీఆర్‌కే ఆ ఘనత దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ జిల్లాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాయని, వైద్యవృత్తి పేద విద్యార్థి డాక్టర్ చదవాలంటేనే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న దరిదాపుల్లోకి రాలేకపోయేవారని, ఆనాడు డాక్టర్ విద్య ఉన్నవారికే దక్కేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాతంగా 27మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యాన్ని వైద్యవృత్తి చేసేందుకు పేద విద్యారునతలకు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయగా పేదలకు వైద్యవృత్తి అందని ద్రాక్షగా ఉండేదని, నేడు ప్రతీ నిరుపేద విద్యార్థులు వైద్యవృత్తిని ఎంచుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 27మెడికల్ కాలేజీలు ప్రారంభించి రాష్ట్రాన్ని వైద్య హబ్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. తద్వారా ఎంతోమంది డాక్టర్ వృత్తితో రాణించగలుగుతారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ వాడకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలువడం జరిగిందన్నారు. ఇలాంటి పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలు చేయేలని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాయని ఆరోపించారు. ప్రతీ ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ తొమ్మిది మెడికల్ కాలేజీలను వర్చువల్‌గా శుక్రవారం ప్రారంభించను న్నారని అందులో భాగంగా జనగామ జిల్లా కరువు కాటకాలతో ఒకనాడు ఉండేదని నేడు సాగు,తాగునీరు సంక్షేమ అభివృద్ధి పథకాలతో అభివృద్ధి చెందుతున్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృషితో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోవడం నేడు హైదరాబాద్ నుంచి సీఎం కేసీఆర్ వర్చువల్ ద్వారా జనగామమెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. అందుకోసం పార్టీశ్రేణులు జిల్లాప్రజలు ప్రారంభోత్సవానికి అధికసంఖ్యలో ఉదయం 9గంటలకు జనగామ ఆర్‌టీసీ చౌరస్తావద్దకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండపద్మ, పగిడిపాటి సుధ, పేర్ని స్వరూప, మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్, బస్వగాని శ్రీనివాస్, ఎంపీటీసీ మార్పు శ్రీనివాస్‌రెడ్డి, బండ యాదగిరిరెడినడ, నామాల బుచ్చయ్య, సిద్దులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ టికెట్ జల్లి సిద్దయ్యకు కేటాయించాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



జనగామ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిత్వానికై హైకోర్టు అడ్వకేట్ అయిన జల్లి సిద్దయ్యకు అవకాశం ఇవ్వాలని జనగామ నియోజకవర్గానికి చెందిన జనగామ, సిద్దిపేట కోర్టులలో ఆ ప్రాంతాని సంబంధించిన హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు కోరారు. ఈసందర్భంగా వారు జల్లి సిద్దయ్యకు మద్దతుగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జల్లిసిద్దయ్య జనగామ నియోజకవర్గానికి స్థానికులు అని, నియోజకవర్గంలో బీసీలలోచాలా చైతన్యం కలవారు(మున్నూరుకాపు) అని, బలహీనవర్గాల సహాయ సహకారాలు ఎక్కువగా ఉన్న వ్యక్తి జల్లి సిద్దయ్య అని, నియోజకవర్గ సంబంధాల దృష్ట్యా అన్ని నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయగలమని, ఒకసారి జల్లిసిద్దయ్యకు జనగామ నియోజకవర్గంలో పోటీచేసే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జనగామ, సిద్దిపేట హైకోర్టులలోపనిచేస్తున్న న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఆర్డీవో వాసం రామ్మూర్తి ఆదేశాల మేరకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు గురువారం డివిజన్‌కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థ నందు ఓటుహక్కు ప్రాముఖ్యత, ఓటింగ్ విధానం మీద అవగాహన కల్పించారు. అదేవిధంగా 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరి ఓటుహక్కు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులలో కూడా ఎవరైనా ఓటుహక్కు లేనట్లయితే వారిని కూడా దరఖాస్తు చేసుకుని ఓటుహక్కును పొందేలా ప్రోత్సహించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అర్జున్, కళాశాల ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, ప్రిన్సిపాల్ ఎ.సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం


*జఫర్‌గడ్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*




మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ జఫర్‌గడ్ పాఠశాలలో హిందీ భాషాదివస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎం గణేష్‌రెడ్డి మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని తెలియచేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి హిందీ భాషపై పట్టుసాధించాలని సూచించారు. హిందీ నేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, వేణుగోపాల్, ప్రతాప్, ప్రకాష్, వంశీకృష్ణ, శ్రీలత పాల్గొన్నారు.

## తప్పని సదరం స్లాట్స్ తిప్పలు

*తరిగొప్పుల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



దివ్యాంగుల పింఛను కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన సదరం స్లాట్ నమోదులో వికలాంగులకు తిప్పలు తప్పడం లేదు. అంగవైకల్య నిర్ధారణ పరీక్షలకోసం ముందుగా ఈసేవ ద్వారా స్లాట్ నమోదు చేసుకుని నిర్ణయించిన తేదీలలో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో హాజరు కావాల్సి ఉండగా పరిమితమైన సంఖ్యలో కోటా, స్లాట్లు దొరకక గంటల తరబడి వేచి చూస్తూ నిరాశతో ప్రజలు వెనుతిరుగుచున్నారు. స్లాట్‌ల కోసం కొత్తగా వచ్చేవారు, సదరం సర్టిఫికెట్‌కలిగి ఉండి రెన్యువల్ కోసం వచ్చేవారు తమతమ పనులను వదులుకొని వస్తుండగా కొన్ని నెలల తరబడి స్లాట్లు అతితక్కువ సంఖ్యలో నమోదు అవుతూ మిగతా వారికి దొరకక మండలకేంద్రంలో ఉన్న మీసేవా చుట్టు తిరుగుతూ దివ్యాంగులు వారికి తోడుగా వచ్చు కుటుంబీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సమస్యను పరిష్కరించే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు మండల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

## పోషణమాసం చిరుధాన్యాలపై అవగాహన

*జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

సత్రం కాలనీలోని సాయినగర్ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా గర్భిణీస్త్రీలకు, బాలింతలకు తల్లులకు చిరుధాన్యాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌పూర్ణిమ తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్ణిమ మాట్లాడుతూ మనం రోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు, నువ్వులు, పల్లీలు, బెల్లం ఉండేలా చూసుకోవాలని, చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని, మునగాకు గర్భిణీస్త్రీలు, బాలింతలు ఎక్కువగా తీసుకోవాలని, ఆరునెలల పిల్లలకు అన్నప్రాసన, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, పిల్లలకు తల్లులకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జట్టె కమలమ్మ, పీపీ బాల ఇండిగ, అంగన్‌వాడీ టీచర్లు వేముల స్వర్ణలత, రజిత, సిహెచ్.శ్రీచేయ, అంజుమ్, డి.పద్మ, ఆశ స్వప్న, రాజమణి పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

శ్రావణమాసం చివరి వారం సందర్భంగా మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మ ణుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం నాయీ బ్రాహ్మణ మహిళలు బోనాలు నెత్తినపెట్టుకుని డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మ దేవత ఆలయం చుట్టూ ఊరేగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒడిబియ్యం పోసి కట్నకానుకలతోపాటు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## విజయడైరీ, డీఎల్‌డీఏ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

*జనగామ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో విజయ డైరీ, డీఎల్‌డీఏ ఆధ్వర్యంలోఉచిత పశువైద్యశిబిరం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయ తెలంగాణ డైరీ జిల్లా ఉపసంచాలకులు జి.ధన్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల రైతులు ఈ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని పశువులకు వైద్యపరీక్షలు చేయించాలని తెలిపారు. ఈశిబిరంలో పశువులకు రక్తపరీక్షలు, ప్రాథమిక పరీక్షలు, కృత్రిమ గర్భధారణ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డీడీ రైతులకు ఉచిత రాపిడ్ ప్రెగ్నెన్సి టెస్ట్ కిట్, మినరల్ మిక్చర్ అందచేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ డాకటర్ ఎ.రఘుబాబు, డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, డా.దీప్‌కుమార్, డా.కర్ణాకర్‌రెడ్డి, వీఏ కవిత, జైపాల్‌రెడ్డి, గోపాలమిత్ర యాకనన, కుమార్, విజయడైరీ రూట్ సూపర్‌వైజర్ ఎం.విజయ్‌కుమార్, గ్రామసర్పంచ్ గుడి రాంరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ బి.నాగరాజు పాల్గొన్నారు.



# వర్గీకరణ కోసం కొనసాగుతున్న దీక్షలు

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని రాజీవ్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 18న జరిగే పార్లమెంట్ అత్యవసర సమావేశాలోల బీజేపీ ఇచ్చిన మాట నిలుపుకోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వందరోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. ఈ దీక్షలో ఆయా సంఘాల నాయకులు చెరుపల్లి యాదగిరిస్వామి, సుధాకర్, ఆదినారాయణ, గాదెపాక భాస్కర్, మల్లయ్య, గాదెపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

– ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి..:



**దేవరుప్పుల :** మండలకేంద్రంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నర్సింహ మాదిగ ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి సందల రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నర్సింహ మాదిగ మాట్లాడుతూ ఈనెల 19నుంచి 22వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొంగరి రాములు, జేరిపోతుల కిష్టయ్య, బాషిపాక కుమార్, మధు, ప్రశాంత్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుచైతన్య రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



అక్టోబరు 7, 8తేదీలలో మండలకేంద్రంలో జరిగే తెలంగాణ రైతుసంఘం రైతు చైతన్య రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రైతుసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాచర్ల సారయ్య, ఆర్.సోమయ్య, భూక్య చందునాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతుసంఘం అనునిత్యం పోరాటాలు ఆందోళనలు నిర్వహిస్తున్నదని, ఈతరుణంలో రైతులను చైతన్యపర్చడంకోసం ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. రైతుల కొద్దిపాటి రుణాలను దేశ వ్యాప్తంగా ఏకకాలంలో మాఫీ చేసి రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో జరిగే రైతు చైతన్య శిక్షణ తరగతులకు మండలంలోని రైతులందరు అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పనికర రాజు, బెల్లిసంపత్, నాయిని శ్రీను, నక్క రమేష్, కొమురయ్య, భాస్కర్, మల్లేశ్, రైతులు పాల్గొన్నారు.

## పోషకాహార వారోత్సవాలపై అవగాహన

*జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని గణేష్‌వాడ-1 మహంకాళి స్ట్రీట్‌లో గురువారం పోషకారహార వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గర్ధాన్ స్వరూపరాణి, వలబోజు శ్రీవాణీ పాల్గొని గర్భిణీలు, తల్లులు, పిల్లలు అందరికి పోషకాహారంపై వారికి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పాలిచ్చే తల్లులు కూడా విలువలతో కూడిన పోషకాహారం తీసుకోవడం వలన పిల్లల్లో ఎదుగుదల మంచిగా ఉంటుందని వివరించారు. పోషకాహారం లబించే ఆకుకూరలు, మునగ ఆకు, పండ్లు, కూరగాయలు, తక్కువ ఖర్చుతో కూడా ఎక్కువ పోషకాలను ఇచ్చే ఆహారపదార్థాలు చాలా ఉంటాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయాలు చింతకింది ప్రమీల, ఆలేటి లక్ష్మీ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని దర్దెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక తిరుమలగిరి గ్రామంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈసందర్భంగా దర్దెపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా భూమండ్ల దండయ్య కార్యదర్శిగా బెల్లి సోమయ్య, కోశాదికారిగా కోడూరు సోమిరెడ్డి, తిరుమలగిరి శ్రీశైలం అధ్యక్షుడిగా స్వామి, ప్రధాన కార్యదర్శిగా సురేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, తిరుమల గిరి సర్పంచ్ బక్కపుల్లయ్య, గాదెపాక భాస్కర్, హరీష్, మహేందర్‌రెడ్డి, పరుశరాములు, యాకయ్య, రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

## సంతానం కలగడంలేదని వివాహిత ఆత్మహత్య

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*

సంతానం కలగడం లేదని మనస్థాపం చెందిన వివాహిత పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని అయ్యంగారి పల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మండలం గుడిబండ తండా గ్రామ శివారులోని పటేల్‌గూడెం గ్రామానికిచెందిన వెంకన్న కుమార్తె సునీత (24)ను అయ్యంగారి పెల్లి గ్రామానికిచెందిన కుమార్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. సంతానం కలగడం లేదని ప్రతీరోజు ఆవేదన వ్యక్తంచేసేదని, ఈ క్రమంలో బుధవారం నాడు కుమార్ పత్తిపంటకు పురుగుల మందు పిచికారి చేస్తుండగా బావివద్దకువెళ్లిన సునీత పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరించగా మృతిచెందగినట్లు తెలిపారు. సునీత తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

*పెద్దవంగర, సెప్టెంబర్14, ప్రభాతవార్త*

సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గత 14రోజులుగా నిరవదిక సమ్మెచేస్తున్నారని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని వివిధ సంఘాల నాయకులు గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, చిక్కాల సతీష్‌లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పెద్దవంగర మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేముందు ఉద్యమ కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరిస్తామని చెప్పిన సిఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిసంవత్సరాలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని వారికి ఉద్యోగభద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే ప్రయోజనాలన్నింటిని వీరికి కూడా కల్పించాలని కోరారు. సంఘాల నాయకులు ఎర్ర వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, తదితరులున్నారు.

# పాలకుర్తి వార్త

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి సహస్ర తులసి అర్చన

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సహస్ర తులసి అర్చన వైభవోపే తంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి పురుష సూక్త విధానంగా అభిషేకము, విష్ణు సహస్రనామ పారాయణ, సుదర్శన హవనము శ్రీ ఆంజనేయస్వామివారికి చందనాభిషేకము, ఆకుపూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పుష్పార్చన, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక వేడుకలు జరుపుకోవాలి

**-ఏసీపీ రఘుచందర్**

*జఫర్‌గడ్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



జఫర్‌గడ్ మండలంలో వినాయక వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రజాప్రతినిధులు వినాయక మండపాలు జరుపుకునే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మండలంలో వినాయక చవితి పండుగ వేడుకలను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని వినాయక మండపాల వద్ద ఎలాంటి డీజేలు పెట్టరాదని సూచించారు. అంతేగాకుండా వినాయక మండపం ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఏగ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారో పూర్తి వివరాలు పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. ఎవరైనా వినాయక మండపాల వద్ద అల్లర్లు చేసినా గొడవలు పెట్టినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

*పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



మండలంలోని గూడూరు గ్రామానికిచెందిన చెరిపల్లి ఇదయ్య ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు దాతల సహకారంతో చేయూతను అందించారు. ప్రముఖ వ్యాపారవేత్త తాళ్లపల్లి చంద్రశేఖర్ సహకారంతో కుటుంబానికి 50కిలోల బియ్యం నిత్యావసర సరుకులను అందించడంతో అమ్మచారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు ఆ కుటుంబానికి అందచేశారు. ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్, చెరిపల్లి కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరణ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంను విజయవంతంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లిలో ఆదివారం ఉదయం 9గంటలకు జాతీయ జెండాను ముఖ్య అతిథిగా రైతుసమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్



పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిం చడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను ఇతరులకు కేటాయించటం పట్ల బిఎంఎస్ భూపాలపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం యాక్టింగ్ జీఎం బండి వెంకటయ్యకు బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో ఓ వైపు క్వార్టర్స్ సమస్య ఉండగా వారి కోసం ఇటీవల నిర్మించిన క్వార్టర్స్‌ను రాజకీయ వత్తిళ్లకు తలొగ్గి బయటి వారికి కేటాయించటం వలన కార్మికులు కిరాయి ఇండ్లల్లో అద్దె చెల్లిస్తు నివసించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణికి సంబందించిన విలువైన భూములను స్థానిక బిఆర్ఎస్ ఎంఎల్ఏ రాజకీయ అండదండలతో విచ్చల విడిగా కబ్జా చేస్తుంటే నిమ్మకు నిరేత్తినట్లు సింగరేణి అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి ఏరియాలో తాత్కాలికంగా నిర్మించిన బ్యారక్స్ కేటాయించి వారికి హెచ్ఆర్ఏ చెల్లించటం లేదని, సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను వారికే కేటాయించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ కోసం యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈనెల 14న జీఎంకు వినతి పత్రం సమర్పణ, ఈనెల 15న క్వార్టర్స్ కౌన్సిలింగ్ బహిష్కరణ చేసి జీఎం కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, అల్లం శ్రీనివాస్, భాస్కర్, రమేష్, గట్ల మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, పని రమేష్, కొత్తూరి మల్లేష్, పాండ్రాల మల్లేష్, నర్సింగరావు, జనార్ధన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కదారి శంకర్, ఎండి యుసూఫ్, నారాయణ, రాజిరెడ్డి, దామోదర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తపాల పొదుపు పథకాలను వినియోగించుకోవాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త*

తపాల శాఖ అందిస్తున్న వివిధ రకాల పొదుపు మరియు భీమా పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అలాగే ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ డివిజన్ తపాల సూపరెండెంట్ హనుమంతు అన్నారు. గురువారం భూపాలపల్లి సబ్ డివిజన్ తపాల సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో హనుమంతు మాట్లాడారు. తపాల శాఖ అందిస్తున్న పొదుపు పథకాలను అత్యధిక శాతం వడ్డీ మరియు తపాల శాఖ అందిస్తున్న జీవిత భీమాపై అధిక భోనస్ లభిస్తుందని కావున ప్రజలు జీవిత భీమా పాలసీని తీసుకుని కుటుంబానికి భరోసా ఏర్పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్, డివో పిఎల్ఐ మహేష్‌కుమార్, కళాసాగర్, కిరణ్, నరేష్, సురేష్ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల చెంతకు ప్రభుత్వ వైద్య విద్య

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



మారు మూల అటవీ ప్రాంతం అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా దినదినాభివృద్ధి చెందుతుండగా వైద్య విద్య సేవలకు నిలయంగా మారిందని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ ఆధ్వర్యంలో జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకుపోవటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 100 పడకల ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజి, ఆయుష్ ఆసుపత్రి వచ్చి మెడికల్ హబ్‌గా అభివృద్ధి చెందటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి మెడికల్ కాలేజి వలన విద్యార్థులకు వైద్య విద్యలో సీట్ల సంఖ్య పెరిగి విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని 9 మెడికల్ కాలేజిలను వర్చువల్‌గా ప్రారంభించటం జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా ఈనెల 16న నూతనంగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండలం నూతన తహసీల్దార్ కార్యాలయంను మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా ప్రారంభించటం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి అభివృద్ధి కోసం మంత్రి కేటిఆర్ 50 కోట్లను విడుదల చేయగా వాటి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఐటీడీఏ డిడి పోచంను సస్పెండ్ చేయాలి

**తుడుం దెబ్బ ములుగుజిల్లా అధ్యక్షులు పులిశే బాలకృష్ణ**

*ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పులిసే బాలకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఐటీడీఏ ఏటునాగారం పరిధిలో గల గిరిజన విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని డిడిని ప్రశ్నించినందుకు, సర్పంచ్ కోర్సా నరసింహామూర్తి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి భయభ్రాంతులకు గురి చేయడం విచారకరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం అనగా 11/09/2023 నాడు గిరిజన దర్బార్‌కు తన గ్రామపంచాయితీలో ఐన బర్లగూడెంలోని చిరుతపల్లి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని నియమించాలని గత ఆరు నెలలుగా పిఒ కి వినతి పత్రాలు ఇస్తూ మొరపెట్టుకుంటే దానిమీద పరిష్కారం చూపాల్సింది పోయి డిడి పట్టించుకోకపోడం లేదని నిలదీసిన పూణ్యాన వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయితీ సర్పంచ్ నరసింహామూర్తి పై, ఏటూరునాగారం పోలీస్ స్టేషన్లో డిడి ఫిర్యాదు చేసి వేదింపులకు పాల్పడుతున్నాడని, ఇలాంటి అధికార ప్రజలకు ఏం న్యాయం చేస్తారని వాపోయారు. తక్షణమే కలెక్టర్ స్పందించి ఆదివాసీ సర్పంచ్ కోర్స నరసింహామూర్తిని పోలీసుల చేత వేధిస్తున్న డిడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏటూరునాగారంను ముట్టడించి, హక్కులను సాధించుకుంటామని తెలయజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## ఓసీపీ 03 గనిని పరిశీలిస్తున్న డైరెక్టర్

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 ఉపరితల గనిని గురువారం సింగరేణి డైరెక్టర్ ఎన్‌వికే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించటం జరిగిందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. కేటికే ఓసీపీ 3లో వ్యూ పాయింట్ వద్దకు పోయి ఉపరితల గని తీరును పరిశీలన చేశారు. పని విధానంతో పాటు యంత్రాల పనితీరును పరిశీలించిన అనంతరం నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని అధికారులను సూచించారు. డైరెక్టర్ వెంట యాక్టింగ్ జీఎం బండి వెంకటయ్య, ఏజంట్ ఎన్‌శిరావు, మేనేజర్ శ్రీనివాస్, సెక్యూరిటి ఆఫీసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన దీక్షలు

*భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరాయి. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన దీక్షలను జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టగా మూడవ రోజు దీక్షలు కొనసాగాయి. ఈనెల 18 నుండి 22 వరకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రానున్న రోజులలో వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, చంద్రగిరి అశోక్, కాల్వ రాజేందర్, ఒనపాకల కుమార్, సుమన్, కాల్వ రమేష్, కళ్లపల్లి కుమార్, కార్తీక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్ నమూనా అవగాహన సదస్సు

*ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:*

మండలంలోని రామన్నగూడెం కోయగూడెం ఎల్లాపూర్ గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి హక్కుపై అవగాహన కల్పిస్తూ గవర్నమెంట్ నుండి బ్యాలెట్ పేపర్ నమూనా అవగాహన సదస్సు నిర్వహిస్తున్న, పోలీస్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామాలలోకి, వచ్చి గ్రామ గ్రామన బ్యాలెట్ పేపర్ ఓటు ఎలా వెయ్యాలి, అని చెప్పి యువకులతో, గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ గంగాధర్, వెహికల్ ఆపరేటర్ వెంకటేశ్వర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ పోలురాజు, గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ గద్దల రఘు, పంచాయితీ సిబ్బంది మరియు గ్రామస్థులు పల్లా శ్రీనివాస్, పల్లా విజయ్, జూపాక అర్జున్, బోరగాని బాబురావు, శ్రీరామ్ నరేష్, గద్దం సతీష్ కోయగూడ ఎల్లాపూర్ గ్రామస్తులు గగ్గురి నాగేశ్వరరావు, గార ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సిఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు విమర్శించారు. గురువారం అంగన్వాడీ టీచర్లతో కలసి స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం సిడిపివో డెబోరాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తుంటే అంగన్వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టెవిధంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం దారుణమన్నారు. సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను తీవ్రతరం చేస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాళ్లు స్నేహబిందు, ఎల్.ఆర్ ఈశ్వరిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు బాగుపుడుతాయనుకుంటే నేటి వరకు మా బాధలు పట్టించుకోలేదన్నారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు, గ్రాట్యూటి చెల్లించాలన్నారు. రూ.10లక్షల ప్రమాధభీమా, రిటైర్‌మెంట్‌కు టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు బి.అజయ్, నర్ర శ్రావణ్, తండా సందీప్, కుమ్మరికుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, యూనియన్ నాయకులు లోక్షినర్సమ్మ, మంగ, ఆండాలు, వీరలక్ష్మి, శివకుమారి, పద్మ, అనురాధ, సౌమ్య, మరియా, రజియా, మహమూద పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భవ ప్రొగ్రాంపై వర్క్‌షాప్ ప్రారంభం

*మహబూబాబాద్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



భారత ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భవ ప్రొగ్రాంపై గురువారం స్థానిక ఐఎంఏ హాలులో ఆశ కార్యకర్తలకు ఒక్కరోజు వర్క్‌షాప్‌ను జిల్లా వైద్యాధికారి అంబరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భవ కార్డులు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో బిపి, షుగర్, సికిల్‌సెల్ వ్యాదులకు స్రీన్కింగ్ చేయడం, చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ పక్షత్సవాల్లో భాగంగా వారానికి ఒకరోజు జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజిలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో ఆరోగ్యమేళలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై ఆశా వర్కర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కెవి రాజు, శ్రీనివాస్, డిపిఓ రుక్మద్దిన్, రత్నకుమారి, సక్రు, అరుణ్‌కుమార్, డిఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే నిజమైన సాయుధ పోరాటాల వారసులు

*మరిపెడ, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



కమ్యూనిస్టులే నిజమైన తెలంగాణ సాయుధ పోరాట వారసులని సిపిఎం పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న అన్నారు. గురువారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో తెలంగాణ సాయుధపోరాటాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ రైతాంగ పోరాట కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగిందని ఆ పోరాటానికి వారసులు ఎర్రజెండా బిడ్డలని అన్నారు. సాయుధపోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో సిపియం మండలకమిటీ సభ్యులు పుల్లూరు దేవయ్య, ఎల్.లచ్చయ్య, తప్పెట్ల రమేష్, హుస్సేన్, సిఐటియు నాయకులు మురళి, శివకృష్ణ, సోమయ్య, బిచ్చమయ్య, సాయిలు, హుస్సేన్, లక్ష్మయ్య, నగేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా హింది భాష దినోత్సవం

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



హింది భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మాధవపురం పాఠశాలలో భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో అఖండ భారతదేశాన్ని ఒక్కత్రాటిపై నడిపిన భాష హింది అని కొనియాడారు. ప్రతి విద్యార్థియొక్క భవిష్యత్తు భాష మీదనే ఆధారపడి ఉంటుందన్నారు. భాషను సంపూర్ణంగా నేర్చుకున్నప్పుడే ఇతర శాస్త్రాలపై పట్టును సాదించవచ్చన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తుందంటే అది కేవలం హింది భాషతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హింది భాష ఉపాద్యాయుడు ఎన్.దుర్గయ్య, ఉపాద్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, ప్రవీణ్‌కుమార్, రాజేందర్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## నేడే టెట్ పరీక్ష

*మహబూబాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

నేడు జరుగబోయే ఉపాద్యాయ అర్హత పరీక్షకు అభ్యర్థులు సన్నదం కావాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మాట్లాడుతూ.. టెట్ పేపర్-1 పరీక్ష 9.30గంటల నుండి 12గంటల వరకు జరుగుతుందని, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుండి 5గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని పెర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో రమాదేవి, విద్యాశాఖఅధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, విద్యాశాఖఅధికారులుశ్రీరాములు,సుధాకర్ పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల వేడుకలు

*కురవి, సెప్టెంబర్14, ప్రభాతవార్త*

కురవి మండలకేంద్రంతోపాటు తిరుమలాపురం గ్రామంలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముత్యాలమ్మ తల్లిని అలంకరించి మేళతాళాల మధ్య గ్రామంలో మహిళలు, చిన్నలు, పెద్దలు అమ్మవారికి ప్రసాదాన్ని తయారుచేసి ఆ ప్రసాదాన్ని కడవలలో ఉంచి కడవలను పసుపుకుంకుమతో అలంకరించి మేళతాళాల నడుమ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, పలువురు గ్రామ పెద్దలు, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ రాంబాబు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

*మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలకేంద్రంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని, సమస్యలపై ప్రశ్నిస్తే విద్యార్థులను నానా ఇబ్బందులు పెడుతున్నారని దీనికి బాధ్యులైన స్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు, ఉపాద్యాయ బృందాన్ని వెంటనే సస్పెండ్ చేయాలని లంబిడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడరమేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఆర్‌సిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న రోషన్‌ను నానా ఇబ్బందులు పెట్టడంతో అతను గొడదూకి పారిపోయాడని దీనిపై వివరణ అడుగగా పాఠశాల ప్రిన్సిపాల్ బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆరోపించాడు. వెంటనే బాధ్యులను సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు ధరావత్ హతిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాయాలపాలైన జాగిలానికి చికిత్స

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్14, ప్రభాతవార్త*



గాయాలపాలైన జాగిలానికి నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని మూడుకోట్ల సెంటర్‌లో జాగిలానికి చర్మం ఊడిపోవడంతో తీవ్ర అవస్థ పడుతున్న విషయం తెలుసుకొని పశువైద్యుల సహకారంతో అక్కడకు చేరుకొని జాగిలాన్ని వలలో బందించి పశువైద్యశాలకు తీసుకొచ్చారు. వైద్యులు బొల్లం మల్లయ్య, బోళ్ళ రాజేష్‌రెడ్డిలు చికిత్స అందించారు. దీంతో నేనుసైతం సభ్యురాలు సుమను స్థానికులు అభినందించారు.

## అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



*మరిపెడ, సెప్టెంబర్14, ప్రభాతవార్త*

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జాటోతు రామచంద్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహ ఆవరణలో తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ర్విర్తిక సమ్మెలో భాగంగా వారికి సంఘూబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ఉద్యోగాలకు భద్రత లేదని, ఈఎస్‌ఐ, పిఎఫ్, మెడికల్ లాంటి సౌకర్యాలు ఏమి లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ నిర్ధిష్టమైన హామి ఇచ్చినప్పటికీ దాన్ని అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టప్రకారంగా వారికి రావాల్సిన సౌకర్యాలను కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే అంగన్వాడీ టీచర్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుండి వీరన్న, బెస్త సంపూర్ణ, మంద పుష్ప, కుమ్మరికుంట్ల జ్యోతి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీగా ఆలేరు గ్రామం

నెల్లికుదురు,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

సర్వేశిక్షన్ 2022..23నకు గాను జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీలు 15 ఎంపికకాగా అందులో మండలంలోని ఆలేరు గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశాంక,మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపి కవిత,ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు ఉత్తమ సర్పంచ్‌లు గ్రామపంచాయతీ కార్యదర్శులను సన్మానించి,అవార్డులను అందచేశారు. కాగ మండలంలోని ఆలేరు సర్పంచ్ కాలేరు శ్రీవేణిశ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి జాని పాషలను సన్మానించి,అవార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రీ,ఎంపిఓ పార్దసారధి,ఉప సర్పంచ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

నర్సింహులపేట :

సర్వేశిక్షన్ 2022..23నకు గాను జిల్లా



స్థాయిలో మండలంలోని రామన్నగూడెం గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశాంక,మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపి కవిత,ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు ఉత్తమ సర్పంచ్‌లు గ్రామపంచాయతీ కార్యదర్శులను సన్మానించి,అవార్డులను అందచేశారు. కాగ రామన్నగూడెం సర్పంచ్ బొడపట్ల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి సాయిరెడ్డిలను సన్మానించి, అవార్డులను అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సయ్య మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రగతి పెద్దపీఠ వస్తుందన్నారు. ఈ క్రమంలో జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రభుత్వంనకు ఉత్తమ పురస్కారాలు వచ్చాయని,అందులో మండంలోని మాగ్రామం ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటానికి ఎంపిడిఓ



సత్యనారాయణరెడ్డి కృషి ఎంతో ఉందని,ఈ క్రమంలో గ్రామం పక్షాన ఎంపిడిఓకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## గురుకుల కళాశాలలో హింది భాష దినోత్సవం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ విజయలలిత ఆధ్వర్యంలో హింది భాష దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి,ఏకతాటిపై నడిపినందుకు హింది భాష ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందిని కేంద్రప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచిందన్నారు. అప్పటినుండి ప్రతియేట సెప్టెంబర్ 14న హింది భాష దినోత్సవంను ఆనవాయితీగా వస్తుందన్నారు. హింది ఉపాధ్యాయులు మాధవి,సుజాత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇన్సురెన్సు ఉండాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఇన్సురెన్సు చేయించుకుని దీమాగా ఉండాలని స్థానిక ఎస్బీఐ మెనేజర్ దిలీఫ్ మహిళా సంఘాలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ మహిళాసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు డ్వాక్రా సంఘాలకు రుణాలను అందిస్తుందన్నారు.మహిళా సంఘాలు బ్యాంక్‌లనుండి రుణాలు తీసుకున్నట్లుగానే,బ్యాంక్‌కు రుణాలు చెల్లింపు చేయడంలో పట్టుదల ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వీరయ్య,సిసి బీముడు, వార్డు సభ్యులు శివకుమార్,వివోఏలు సునిత,సుశీల,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు

తొర్రూరు రూరల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త



తొర్రూరు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి గురువారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి ఆయనకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు, లక్ష్యాలకు భిన్నంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఆమె విధానాల వల్ల కాంగ్రెస్‌పార్టీకి తీరని నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లకు గౌరవం లేదన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావులు చేస్తున్న అభివృద్ధిని చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌లో చేరిన రాంరెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లోకి రాజేందర్ యాదవ్

తొర్రూరు,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ గురువారం హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మ ంత్రి బిఆర్ఎస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నాన్ లేఔట్ వెంచర్లలో ప్లాట్స్‌కు ఇంటి పర్మిషన్ ఇవ్వాలని కొన్నవారికి ఎలాంటి సమస్యలేకుండా పరిష్కరించాలని కేటీఆర్‌ను కోరారు. అతిత్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామి ఇచ్చినట్లు తెలిపారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా సభ్యులు రామసహాయం కిషోర్ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తిలో బిఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయం

పెద్దవంగర, సెప్టెంబర్14, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తిలో బిఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయం అని బొమ్మకల్ గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి దీపికసోమనర్సింహారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్‌యాదవ్‌లు అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామంలో 8యూత్‌క్లబ్ సభ్యులు మంత్రి దయాకర్‌రావుకు మద్దతు ప్రకటించినట్లు వారు పెర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్, పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులు మళ్లీ వారిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గిరగాని ఐలయ్య, మాజీ ఎంపిటిసి, మండల ప్రచార కర్త పసిలేటి వెంకటరామయ్య, నాయకులు దంతాలపల్లి సాయిలు, ఎర్రాని రామ్మూర్తియాదవ్, గంగారపు మధు, నగేష్, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శా : మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్

నెల్లికుదురు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన చెడుపాక మాధవి అనారోగ్యంతో మృతిచెందగా,విషయం తెలిసిన తెలంగాణ కాంగ్రెస్ ఏఐసిసి వ్యవహారాల ఇంచార్జ్, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ స్థానిక నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలుపడంతోపాటు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదెళ్ళ యాదవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,రామ్‌శెట్టి వీరేందర్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జాగిరి యాకసాయిలు, శ్రీపాల్‌రెడ్డి,చెడుపాక యాకయ్య,పెరుమాండ్ల సాగర్ గౌడ్, యాకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టెక్సుటైల్ పార్కు ఏర్పాటుకు కృషి చేయాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో టెక్సుటైల్ పార్కు ఏర్పాటుకు కృషిచేయాలని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన పద్మశాలి సంఘం కొప్పు శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తంతో కలిసి మర్యాధ పూర్వకంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేయడంతోపాటు,శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ఆద్వర్యంలో చేనేత కార్మికులకు బీమ సౌకర్యం,చేనేత మిత్ర,పావల వడ్డికి రుణాలు,నేతన్నలకు చేయూత,నూలు సబ్సిడి వంటి సౌకర్యాలను కల్పిస్తు చేనేతకు కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందన్నారు. ప్రభుత్వం మహాబాద్ జిల్లాలో టైక్సుటైల్ పరిశ్రమ ఏర్పాటుకు సత్వర కృషిచేయాలని ఎమ్మెల్సీ రవీందర్‌రావును కోరినట్లు తెలిపారు.

## పిఎచ్‌సీ మంజూరి పట్ల హర్షం

నర్సింహులపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఎన్నో ఏండ్లు మండల ప్రజలు ఎదిరిచూస్తున్న ప్రాథమిక అస్పత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికి మంజూరి కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్,ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లకు గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్, ఆలయచైర్మెన్ బొల్లం రమేష్,ఉప సర్పంచ్ కర్ల నాగన్న, వార్డు సభ్యులు శివ ప్రసాద్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి,నవీన్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో అంగన్వాడీల మానవహారం

**ప్రధాన వీధుల్లో ర్యాలీ..ప్రాజెక్టు వద్ద ధర్నా**

గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా నాల్గవ రోజు గురువారం గూడూరులో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. ఈనెల 11 నుండి సమ్మెను ప్రారంభించిన అంగన్వాడీలు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన శిబిరంలో నాలుగురోజులుగా బైఠాయిస్తున్నారు. తమ డిమాండ్లతో కూడిన పోస్టర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తు నినదిస్తున్నారు. కాగా నాల్గవరోజు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీలు బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం మళ్లీ ర్యాలీగా వెళ్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ నాయకులను చర్చలకు ఆహ్వానించి ఇచ్చిన హామీలు భిన్నంగా ప్రభుత్వం ప్రకటనలు చేయడం అంగన్వాడీలను మోసగించడ ేమేనన్నారు. అంగన్వాడీలకు ఉదో ్యగ భద్రత కల్పిస్తూ కనీస వేతనాలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తుండగా వారి వెన్నంటి ఉండి పోరాడే సంఘాలను చర్చలకు పిలవకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ప్రకటనలు చేయడం అప్రజాస్వామిక ేమన్నారు. అ ంగన్వాడీలు బ్రతికి ఉన్నప్పుడు కావాల్సి న సౌకర్యాలను కల్పించకుండా చని పోయిన తర్వాత దహన సంస్కారాలకు ఆర్థిక సాయమందించనున్నట్లు ప్రకటించడం దుర్మార్గ ేమన్నారు. ఆ చెల్లింపుల్లో కూడా టీచర్లకు, హెల్పర్లకు వ ్యత్యాసం చూపించడం సరైంది కాదన్నారు. అంగన్వాడీలను పాండిచ్చేని, తమిళ నాడు రా ్రష్టాల్లో ఉద్యో గులుగా గుర్తిం చారని, అస్సాంలో రూ.4 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్‌గా ఇస్తున్నారని, కర్నాటకలో గ్రాట్యుటీ అమలు చేస్తున్నారని అన్నారు. ఎక్కడలేని విధంగా అంగ న్వాడీలను తెలంగాణా ప్రభుత్వం కన్నబిడ్డల్లా చూసుకుంటున్నదని చెప్పడం వారిని మభ్య పెట్టడమే అవుతుందన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పురషోత్తం, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతమ్మ, రఫియా, స్వరూప, రజిని, సరస్వతి, పద్మ, సమ్మక్క, పారిజాతం, రామకళ పాల్గొన్నారు.



# మృతి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలిగించాలి

**ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి**

కొత్తగూడ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలో నుండి మరణించిన వ్యక్తుల పేర్లతో జాబితాలను సిద్ధం చేయాలంటూ ములుగు ఆర్డీవో కే సత్యపాల్‌రెడ్డి బిఎల్ఓలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో బిఎల్ఓల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాల్లో పొందుపరిచిన మరణించిన వ్యక్తుల జాబితాలను సిద్ధం చేసి కటుంబ లభ్యుల నుండి మరణ ధృవీకరణ, అంగీకార పత్రాల పై సంతకాలు తీసుకొని ఫాం 7 ద్వారా డిలీట్ చేసి అంగీకార పత్రాలను స్థానిక తహశీల్దార్ అందజేయాలని సూచించారు. ఈ నెల 18, 19 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను డోర్ టూ డోర్ సర్వే ద్వారా గుర్తించి మి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చే విధంగా బిఎల్ఓ లు కృషి చేయాలని, ఓటర్ జాబితాల్లో ఉన్న డబల్ ఓటర్స్ గుర్తించాలని, ఈ నెల 19 తేదిలోగా మీరు గుర్తించిన మరణ మరియు డబల్ ఓటరు జాబితా షిఫ్టింగ్ జాబితా సమర్పించాలని స్థానికి బిఎల్ఓ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్ శివాని. సూపర్వైజర్లు గిరిబాబు, రమేష్, సాంబయ్య, పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కేసముద్రం రూరల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త




మండలంలోని అన్నారం యూపిఎస్ పాఠశాలలో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల హింది ఉపాద్యాయుడు సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. 1949సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగం హింది భాషను జాతీయ భాషగా గుర్తించిందని తెలిపారు. త్రిభాష సూత్రం ప్రకారం హిందిని రెండవ భాషగా నిర్ణయించారని, అందరిని కలిపేది హింది భాషేనని అన్నారు. నేడు ప్రపంచంలోనే హింది భాషను ఎక్కువమంది అనుసరిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విమలాదేవి, అంగన్‌వాడి సిబ్బంది, కనకలక్ష్మి, భారతి, లలిత, ఉమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో..

కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కేసముద్రంలోని వివేకవర్థిని హైస్కూల్‌లో గురువారం హింది దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రార్థించారు. దేశ అధికార భాషగా హిందీని స్వీకరించినందుకు ప్రతి సెప్టెంబర్ 14న జాతీయ హింది దినోత్స వం నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హింది భాషలో ప్రసంగాలు, కవితలు, పద్యాలు వినిపించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎహెచ్ఎస్‌ను సందర్శించిన టిడబ్ల్యుడీడీ



గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గూడూరు గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను గిరిజన సంక్షేమశాఖ డిడి మంకిడి ఎర్రయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, వసతిగృహ నిర్వాహకులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు వేడిగా ఆహార పదార్థాలు పెడుతూ ప్రభుత్వ మెనూను విధిగా పాటించాలని ఆదేశించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతే ్యక శ్రద్ధ చూపాలన్నారు. సీజనల్ వా ్యధుల బారిన పడకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించిన డిడి టీచర్స్ డైరీ, సిలబస్ క్రమం తప్పకుండా పాటించాలని అన్నారు. ఎఫ్ఎ 1, ఎఫ్ఎ 2 పరీక్ష గురించి పలు సూచనలు జారీ చేసారు. డిడి వెంట ఎటిడిఓ ఆర్ భాస్కర్ సందర్శనలో పాల్గొనగా హెచ్‌డబ్ల్యుఓ అయిలబోయిన వీరయ్య, హెచ్ఎం ఈసం సురేందర్ ఎహెచ్ఎస్ నిర్వహణ గురించి వివరించారు.

## సంతలో చేతి బ్యాగుల పంపిణి

కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కేసముద్రంలో గురువారం నిర్వహించిన సంతలో బిజెపి నాయకులు వినియోగదారులకు చేతి బ్యాగులు పంపిణి చేసారు. బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో తయారు చేయించిన ఈ బ్యాగులను సంతకు సరుకుల కోసం వచ్చిన వారికి ఆ పార్టీ నాయకులు ఉచితంగా పంపిణి చేసారు. చేతి బ్యాగుల పంపిణిలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు పొదిల నర్సింహారెడ్డి, గాంతి వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# కల్వర్టుపై పొంచి ఉన్న ప్రమాదం

**క్రమంగా పెద్దదవుతున్న గుంత**

గంగారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



కల్వర్టుపై ప్రమాదం పొంచి ఉన్న పరిస్థితి మండలంలోని పోనుగొండ్లకు వెళ్లే రహదారిపై నెలకొని ఉంది. రెండేళ్ల క్రితమే నిర్మించిన ఈ కల్వర్టుపై ఏర్పడిన చిన్నపాటి గుంత క్రమంగా పెద్దదవుతుండడంతో ఈ మార్గంలో వెళ్లే వాహనాలకు దీని ద్వారా ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది ఎదురవుతుందోనన్న ఆందోళనను వాహనదారులు వ ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పోనుగొండ్ల గ్రామానికి వెళ్లే రోడ్డుపై కాటినాగారం మూలమలుపులోని కల్వర్టుపై ఈ పరిస్థితి ఉంది. నిర్మాణ సమయంలో నాణ్యత పాటించకపోవడం వల్లనే కల్వర్టుపై గుంత ఏర్పడిందని మండలవాసులు ఆరోపిస్తున్నారు. దీనిపై ధృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేయించకపోతే ముందుముందు ఈ గుంత మరింత పెద్దదై కల్వర్టు ధ్వంసమయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. సంబంధింత ఇంజనీరింగ్ అధికారులు కల్వర్టుపై ఏర్పడిన గుంతను పరిశీలించి దాని మరమ్మతులకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ మార్ ్గంలో వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మండల వాసులు కోరుతున్నారు.

# సీతక్కను మళ్లీ అసెంబ్లీకి పంపించాలి

గంగారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



ప్రజాసేవే తన ధ్యేయంగా పని చేస్తున్న ములుగు ఎమ్మెల్యే సీతక్కను ఈసారి కూడా అధిక మెజారిటీతో గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించాలని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎంపిపి ప్రభాతవార్తతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టమొచ్చినా తానున్నాంటూ ముందుకొచ్చిన సీతక్క అందించిన సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ మహిళా కార్యదర్శిగా ఎన్నో ప్రజా ఉద్యమాల్లో ముందు నిలిచి రాబోయే తరాలకు సీతక్క ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. నిజమైన ప్రజా సేవకురాలిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సీతక్కకు ములుగు నియోజకవర్గంలో తిరుగులేదని అన్నారు. గెలుపు కోసం పాకులాడే వారు చాలా మంది ఉంటారని కాని ప్రజలందరు బాగుండాలని కోరుకునే సీతక్కలాంటి వారు చేస్తున్న మంచి పనులు కొన్ని రాజకీయ పార్టీలకు కనపడకపోవచ ్చు కానీ అవి ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకొని ఉన్నాయని ఎంపిపి సరోజన అన్నారు. ఈ సారి కూడా ములుగులో సీతక్క గెలుపు ఖాయమన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

కొత్తగూడ సెప్టేంబర్ 14 ప్రభాతవార్త



మండల స్థాయి సైన్స్ సెమినార్ తృణ ధాన్యాలు ప్రాధాన్యత అంశం లో పకృత్వం, వైవ పోటీలు కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ ఎదుల్లపల్లి పాఠశాలకు చెందిన పి.వర్షిత కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి ఈఎంఆర్ఎస్ కొత్తగూడ పాఠశాలకు చెందిన వి.ప్రనయ్ సాయి. తృతీయ బహుమతి జెడ్పీహెచ్ఎస్ పొగుళ్ళపల్లి పాఠశాలకు చెందిన సిహెచ్ ఉదయ్ కిరణ్‌లు సాధించారని ఆశ్రమ పాఠశాల హెచ్ఎం తోలెం దేవదాసు తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన వర్షిత జిల్లాలో ఈ నెల 16న జరిగే సైన్స్ సెమినార్ లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సుమన్, ఎం వీరస్వామి, ఆర్ పాపారావు, ఎస్ పాపారావు, ఎంఎన్‌వో గుమ్మడి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు సాగర్, లలిత, రమేష్ పాల్గొన్నారు.

## నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రోడ్డు వరకు పనుల పరిశీలన

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక రోడ్డు వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున జిల్లా కలెక్టర్ శశాంక స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలసి గురువారం పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు బడ్జెట్ కెటాయించిన అందులో భాగంగా నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక రోడ్డువెడల్పు పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే రోడ్డుకు 66ఫీట్ల వరకు ముందు గొడలు కాని, అరుగులు గాని ఉంచరాదని ఉన్నవాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇంటి ఎల్‌వెషన్‌లను తొలగించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఇంటి యజమాలనులకు సూచించారు. కాంట్రాక్టర్‌లకు, అధికారులకు త్వరితగతిన పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ రోడ్డు అందరికి ఉపయోగపడేదని ఎవరు కూడా అడ్డంకులు సృష్టించొద్దన్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను కోరారు. అనంతరం జెసిబి సహాయంతో ఇండ్ల ముందు ఉన్న అరుగులను టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్ పోలీసుల సహాయంతో తొలగించారు. అదేవిధంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం, ఎన్‌టిఆర్ స్టేడియం, నూకల రామచంద్రారెడ్డి విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎట్టకేలకు నెహ్రూసెంటర్ రోడ్డు పనులు ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్, మార్నేని వెంకన్న, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్, వార్డు కౌన్సిలర్లు, కాంట్రాక్టర్‌లు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

గణేష్ ఉత్సవాలను, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పి చంద్రశేఖర్‌తో కలసి మాట్లాడుతూ.. ఈ నెల 18న వినాయకచవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కొరకు విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పోలీస్, విద్యుత్‌శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. నవరాత్రులు కొనసాగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ నిర్వహకులు బాధ్యత వహించాలన్నారు. నీటిపారుదల శాక అధికారులు చెరువులు, కాలువల వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. చెరువలలో పెరుకపోయిన గుర్రపు డెక్కను ముందస్తుగా తొలగింపచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనంలో గజ ఈతగాళ్లను మాత్రమే నియమించాలని మత్స్యశాఖ అధికారిణిని ఆదేశించారు. పోలీస్‌శాఖ క్రేన్‌తోనే విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈవో రమాదేవి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.చీ

# మారని కాంగ్రెస్

### ఇన్‌చార్జీ ముందే తోపులాట

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

కాంగ్రెస్ పార్టీలో ఉన్నగ్రూపులగోల మరోసారి బట్టబయలయ్యింది ఈనెల 17న జరిగె సభను విజయవంతం చెయ్యడం కోసం మహబూబాబాద్ పార్లమెంటు పరిది నుండి బారిగా హైదరాబాద్‌కు తరలించడం కోసం గురువారం జిల్లాకేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఇన్‌చార్జీగా ఉన్న మీనాక్షినటరాజన్ హజరైనారు జనసమీకరణకోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశంకు పార్లమెంటు పరిదిలోని అయా నియోజకవర్గాల ఇన్‌చార్జీలను వేదిక పైకిఅహ్వానించారు.ఇంతవరకు బాగానే ఉంది కాని సంబందలేనివారు నియోజకవర్గ ఇన్‌చార్జీలు కానివారుకూడా వేదిక పైకివెళ్లి కూర్చోవడంతో సమస్యఅక్కడి నుండి ప్రారంభమైంది ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో రెండు నుండి అపై ననే వర్గాలుగా ఉన్నవిషయం విదితమే. బలరాంనాయక్ అనుచరుడిగా ఉన్న ఘనపురం అంజయ్యవేదికపైన ఎలా ఉంటాడు నిరంతరం కాంగ్రెస్‌పార్టీనే అంటి పెట్టుకుని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే డాక్టర్ మురళీనాయక్‌ను కూడావేదికపైకి అహ్వానించాలని అయన మద్దతు దారులు డిమాండ్‌తోపాటు నినాదాలు చేశారు. ఈతతంగం అంతా ఇన్‌చార్జీచూస్తుండగానే జరిగింది అ వేదికపైననే ఉంది. అటుతర్వాత సభకు ఏఏమండలాలనుండి ఎంతమందిని తరలిస్తారు అనేదానిపై అయా మండలాలఅద్యక్షులను వేదిక పైకి పిలిచి వారితోనే చెప్పించారు. ఈ క్రమంలోనే మానుకోటకు సంబందించి ఇటీవలనే బలరాంనాయక్ అనుచరుడుగాఉన్న ఘనపురపు అంజయ్యను అర్బన్ అద్యక్షుడుగా నియమించారు.ఇది జిల్లాఅద్యక్షుడికి తెలియకుండానే జరిగిందనేది గతంలోనే అరోపణలు వచ్చినవి బలరాంనాయక్ యే తనకు అనుకూలమైన వారిని నియమించుకున్నాడనే ప్రచారం ఉంది. గురువారం జరిగిన సమావేశంలో అర్బన్ అద్యక్షుడుగా ఉన్నఘనపురం అంజయ్యవేదికపైకి పోగా ఇదే సమయంలో ఈఅంజయ్య నియామకం జరగక ముందు అద్యక్షుడుగా ఉన్న పోతురాజు అసలు అద్యక్షుడిని తానే తాను ఓటింగ్‌ద్వారా ఎన్నికఅయ్యాను అంజయ్యఅద్యక్షుడిగా చెల్లదు, నీవు ఎలాఅద్యక్షుడి,నీవు కాదు నేనే అనడమేగాక ఇరువర్గాలమద్యతోపులాట నెట్టుకోవడం తిట్టుకోవడం జరిగింది. ఈసంఘటనచూసిన ఇన్‌చార్జీతోపాటుఅన్నినియోజకవర్గాల ఇన్‌చార్జీలే ప్రత్యక్షసాక్షులు. జనంను తరలించడంకోసం పెట్టినసభ రసాబాసగా మారింది. దీంతో అక్కడి వచ్చిన కాంగ్రెస్ కార్యాకర్తలు మాత్రం ఇక మనవాళ్లు మారరు ఈ సమయంలో ఈ తోపులాట ఏవిదంగాను మంచిదికాదనే అబిప్రాయంను వ్యక్తం చేశారు కార్యకర్తలు. ఈ సంఘటనను పార్టీ ఏవిదంగా చూస్తుందో చూడాలి.






## విద్యార్థులు క్రీడలపై దృష్టిసారించాలి





**గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:**

చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకొని క్రీడానైపుణ్యాలను పెంచుకోవాలని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ విద్యార్థులకు సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహించే జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే ఉన్నత పాఠశాలల స్థాయి క్రీడలను గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్న త పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఎంపిపి ముఖ్య అతిధిగా పాల్గొని ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, లతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించి విద్యార్థులతో సరదాగా ఆడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చదువుతో సమానంగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మంచి భవిష్యత్‌ను అందిస్తుందని సూచించారు. మండల స్థాయిలో క్రీడలపై ప్రతిభకనబరిచిన ఉత్తమ ఆటగాళ్ళను ఈనెల17న జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొనాల్సి ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయ సంఘాల నాయకులు మాళోత్ శివనాయక్, మోకాళ్ళ రాంచంద్రు, బోజ్యానాయక్, కబ్బాకుల వెంకన్న, పాఠశాల ప్రదానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, బాలికల పాఠశాల ప్రదానోపాద్యాయురాలు పుష్పకుమారి, ఆశ్రమపాఠశాల ప్రదానోపాద్యాయురాలు కోటేశ్వరీ, వ్యాయమ ఉపాద్యాయులు శ్రీను,, హరి, బిచ్చా, విజయ్‌కుమార్, శంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులున్నారు.

## టెట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**స్టేషన్‌ఘన్‌ఫూర్, ప్రభాతవార్త :**

డివిజన్‌కేంద్రంలో నేడు(శుక్రవారం) నిర్వహించబోయే టెట్ పరీక్షా కేంద్రాలైన సోషల్‌వెల్ఫేర్ స్కూల్, మోడల్ స్కూల్, లయోలా హైస్కూల్, సెంట్ థామస్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, హోలీక్రాస్ హైస్కూల్, విద్యాజ్యోతి డిగ్రీకాలేజీ, సెంట్‌మేరీ హైస్కూల్, పాలిటెక్నిక్ కళ్ళాశాల, లిటిల్‌ఫ్లవర్ హైస్కూళ్లను జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షలు రాయడానికి వస్తున్న అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సెల్‌ఫోన్ అనుమతించకూడదని అధికారులు, సిబ్బందికి సూచించారు. పరీక్ష కేంద్రాలు దూరంగా ఉండడం చేత అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులు తమ సొంత వాహనాలపై పరీక్ష కేంద్రాలకు రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ అర్జున్, రవీందర్, అధికారులు, పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు.